మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | ఆదివారం • 2-4-2023 • సంపుటి:7 • సంచిక:87 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

చైత్రమాసం, ఆదివారం, తిథి: ద్వాదశి, ఉ.4.20 నుంచి రేపు ఉ.6.24 వరకు, నక్షత్రం: మఖ, ఉ.4.48 నుంచి రేపు ఉ.7.24 వరకు, వర్జ్యం: సా.6.06-7.52 వరకు, దుర్ముహూర్తం: ఉ.11,55-మ.12.44, రాహుకాలం: సా.4.54-6.25 వరకు

దేశ విభజన పొరపాటున జరిగింది

పాక్ ప్రజలు ఏమాత్రం సంతోషంగా లేరు

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: భారతదేశ విభజన పొరపాటున జరిగిందని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. దేశ విభజన జరిగి ఏడు దశాబ్దాలు దాటిపోయాయని.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇండియాకు వచ్చిన వారు సంతోషంగా ఉన్నారని... పాకిస్థాన్‌లోనే ఉండిపోయిన వారు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. భారత్ విభజన పెద్ద పొరపాటని పాకిస్థాన్ ప్రజలే అంటున్నారని తెలిపారు. పాకిస్థాన్‌లో బాధ ఉందన్నారు. అఖండ

..మిగతా 2లో

మరోసారి రూ.1.60 లక్షల కోట్లు

రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు

ఏడాదిలో 18.10 లక్షల కోట్ల రాబడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: వస్తు సేవల పన్ను వసూళ్లు మరోసారి రికార్డు స్థాయిలో

..మిగతా 2లో

పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పించండి..

అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం

పుదుచ్చేరి, ఏప్రిల్ 1: పుదుచ్చేరికి పూర్తి రాష్ట్ర హోదా కల్పించాలని కోరుతూ శుక్రవారం పుదుచ్చేరి అసెంబ్లీలో తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. కేంద్రపాలిత ప్రాంతం (యూటీ)కి రాష్ట్ర హోదాపై అసెంబ్లీలో తీర్మానం చేయడం ఇది 14వసారి. మార్చి 9న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల చివరి రోజున డీఎంకే ఎమ్మెల్యే సహా ఐదుగురు ఎమ్మెల్యేలు పుదుచ్చేరి రాష్ట్ర హోదాపై తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. యూటీకి పూర్తి రాష్ట్ర హోదా వస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. అధికార ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్, బీజేపీ, కాంగ్రెస్,

..మిగతా 2లో



ఎన్నికలు ఎప్పుడొచ్చినా మేం సిద్ధం

చాలా మంది వైసీపీ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు : చంద్రబాబు

వైసీపీలో నేతలు బానిసల్లా బతుకుతున్నారు

175 స్థానాల్లో వైసీపీని ఓడించడమే లక్ష్యం

జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధం

ఏప్రిల్ ఫూల్ అనే పదం జగన్‌కి సరిగ్గా సరిపోతుంది

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

అమరావతి, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ఎన్నికలు ఎప్పుడు పెట్టినా తాము సిద్ధమేనని తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. ముందస్తుకు తాము సిద్ధంగా లేమని జగన్ భావిస్తే అది పగటికలే అవుతుందని చెప్పారు. జగన్ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన చంద్రబాబు పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చాలా మంది వైసీపీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. వైసీపీలో నేతలు బానిసల్లా బతుకుతున్నారని పేర్కొన్నారు. ''మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్యకేసు.. దేశ చరిత్రలో నస్పెన్స్ థ్రిల్లర్. ఫిక్షన్ కథలు రాసే వారు కూడా ఇలాంటివి రాయలేరు. ఇన్ని ట్విస్టులు ఉన్న కేసు దేశంలో మరొకటి లేదు. ఇలాంటి కేసు పోతే.. వ్యవస్థల మీద నమ్మకం పోతుంది. జగన్.. పెద్ద దోపిడీదారు. ఆయన పేదల ప్రతినిధి కాదు.'' అని చంద్రబాబు విమర్శించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి షాక్ ట్రీట్‌మెంట్ ఇచ్చారన్న చంద్రబాబు.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో శాశ్వత చికిత్స చేస్తారని వ్యాఖ్యానించారు. ఎన్నికల ఫలితాలపై సజ్జల ఒకటంటే, మంత్రి బొత్స మరొకటి అంటున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ

..మిగతా 2లో

దంచికొట్టనున్న ఎండలు..

దేశవ్యాప్తంగా సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు

హెచ్చరికలు జారీ చేసిన ఐఎండీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: మార్చి చివర నుంచే ఎండలు దంచికొడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇదిలా ఉంటే భారత వాతావరణ శాఖ ఎండాకాలంపై కీలక సమాచారాన్ని తెలిపింది. ఈ సారి ఎండాకాలం మండేకాలంగా ఉండబోతోందని వెల్లడించింది. భారత్ చాలా ప్రాంతాల్లో ఎండలు విపరీతంగా ఉండనున్నట్లు తెలిపింది. వాయవ్య, ద్వీపకల్ప ప్రాంతాన్ని మినహాయించి ఇతర ప్రాంతాల్లో ఏప్రిల్ నుంచి జూన్ వరకు సాధారణం కన్నా అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు కాననున్నట్లు ఐఎండీ వెల్లడించింది. ఈ కాలంలో తూర్పు, వాయువ్య భారతదేశంలో సాధారణం కన్నా ఎక్కువగా వడగాలుల ప్రభావం ఉండబోతోందని

..మిగతా 2లో

మలేషియాతో వాణిజ్యం.. ఇక మన రూపాయల్లోనూ..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: అంతర్జాతీయ వాణిజ్యంలో దేశీయ కరెన్సీ రూపాయికి ఆదరణ పెరుగుతోంది. భారత్‌తో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రూపాయల్లో చేయడానికి చాలా దేశాలు ఆసక్తికనబరుస్తున్నాయి. ఇప్పటికే రష్యా, మారిషస్, శ్రీలంకలతో ఎగుమతి - దిగుమతి లావాదేవీలు రూపాయల్లో చేస్తుండగా.. తాజాగా ఈ జాబితాలో మలేషియా కూడా చేరింది. ఇక భారత్, మలేషియా మధ్య ట్రేడ్ సెటిల్మెంట్లు ఇతర కరెన్సీలతో పాటు రూపాయల్లోనూ జరుగుతాయని కేంద్ర విదేశీ వ్యవహారాల

..మిగతా 2లో

మూడు రాజధానులే మా విధానం

రూ.లక్షల కోట్ల ప్రజాధనం తీసుకొచ్చి అమరావతి గోతుల్లో పోయాలా?

ఆ ఉద్యమంలో రైతులెవరూ లేరు..

అంతా రాజధాని పేరుతో లబ్ధి పొందిన వారే

మంత్రి బొత్స సత్యనారాయణ

2

కొత్తగా వచ్చేదెవరు.. వెళ్లేదెవరు..!

కేబినెట్ మార్పులపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికర చర్చ

ఊహించని రీతిలో ట్విస్టులు ఉంటాయా..!?

నలుగురు మంత్రులకు ఉద్వాసన పలకనున్నారా?

2

10 ఏళ్ల బాలుడి సాహసం..

నీటిలో మునుగుతున్న స్నేహితులను కాపాడిన వైనం

రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు

లక్ష బహుమతి ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

పనాజీ, ఏప్రిల్ 1: సాధారణంగా పదేళ్ల వయసున్న చిన్నారులు స్నేహితులతో ఆడుకుంటూ సరదాగా గడుపుతుంటారు. ఆ వయసులో ఏదైనా ప్రమాదం ఎదురైతే.. భయాందోళనలకు గురవుతారు. కానీ ఈ పదేళ్ల బాలుడు మాత్రం అలా చేయలేదు. తన ప్రాణాలను

..మిగతా 2లో

జగన్‌కు ఎందుకు దూరమయ్యానో త్వరలోనే చెప్తా

దేశంలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం

ప్రమాదకర పద్ధతులు పాటిస్తున్న కేంద్రం

కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ

అమరావతి, ఏప్రిల్ 1 (మనం న్యూస్): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి దగ్గరగా ఉన్న నేను.. జగన్‌కు ఎందుకు దూరమయ్యానే అంశంపై ఇప్పుడు సమాధానం చెప్పనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేవీపీ రామచంద్ర రావు అన్నారు. ఈ ప్రశ్నల

..మిగతా 2లో

అవినీతిని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

రాప్తాడు, ఏప్రిల్ 1 (మనం న్యూస్): పుట్టపర్తిలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కారుపై వైసీపీ కార్యకర్తల దాడిని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ఖండించారు. దాడి ఘటన అనంతరం పుట్టపర్తి నేతలతో రాప్తాడు నుంచి లోకేశ్ ఫోన్‌లో మాట్లాడారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అవినీతిని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా? అని ధ్వజమెత్తారు. సమాధానం చెప్పలేక దాడులకు దిగడం పిరికిపంద

..మిగతా 2లో



భారత్‌కు ఇది గౌరవ విజయం

ఆల్ టైం గరిష్ఠానికి రక్షణ రంగ ఎగుమతులు

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్

2

ప్లాన్ ప్రకారమే దాడి.. ఇది పిరికి చర్య..

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

2

ఏప్రిల్ 3 నుంచి ఒంటిపూట బడులు

ప్రొసీడింగ్స్ విడుదల చేసిన ప్రభుత్వం

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

2

టీటీడీ హుండీకి కాసుల వర్షం..

ఈ ఆర్థిక సంవత్సర ఆదాయం రూ. 1,520.29 కోట్లు

భారీగా పెరిగిన భక్తుల తాకిడి

తిరుమల, ఏప్రిల్ 1 (మనం న్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానం హుండీకి కాసుల వర్షం కురుస్తోంది. మార్చి నెలలో కూడా భారీగా ఆదాయం సమకూరింది. గతేడాది కాలం నుంచి స్వామివారి హుండీ ఆదాయం ప్రతీ నెల రూ.100కోట్లకు పైగానే సమకూరుతూ వస్తోంది. ఈ క్రమంలో మార్చి నెలలో తిరుమల హుండీ ఆదాయం రూ.120.29 కోట్లు లభించింది. మార్చి నెలతో ఆర్థిక సంవత్సరం ముగిసింది. దీంతో 2022-23 ఆర్థిక సంవత్సరానికి గానూ తిరుమల తిరుపతి దేవస్థానం హుండీ ఆదాయం రూ. 1,520.29 కోట్లు లభించిందని టీటీడీ అధికారులు తెలిపారు.

పెరిగిన భక్తుల రద్దీ..

తిరుమల తిరుపతి దేవస్థానంకు భక్తుల తాకిడి భారీగా పెరిగింది. కొన్ని నెలలుగా స్వామివారి మొక్కులు తీర్చుకునేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు, ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ క్రమంలో భారీగా

..మిగతా 2లో

మంచిమాట

మండిన కొవ్వొత్తి
మనది కానట్లే
గడిచిన కాలమూ
తిరిగిరాదు.

శుభోదయం

మరోసారి రూ.1.60 లక్షల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

నమోదయ్యాయి. మార్చి నెలలో రూ.1.60 లక్షల కోట్లు వసూలైనట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. గతేడాది మార్చి నెల వసూళ్లతో పోలిస్తే ఈ వసూళ్లలో 13 శాతం వృద్ధి నమోదైంది. కాగా.. జీఎస్టీని అమల్లోకి తెచ్చినప్పటి నుంచి ఈ వసూళ్లు రూ.1.60 లక్షల కోట్లు దాటడం ఇది రెండోసారి. మార్చి నెలలో మొత్తం రూ.1,60,122 కోట్ల జీఎస్టీ వసూలైనట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. ఇందులో సీజీఎస్టీ కింద రూ.29,546 కోట్లు, ఎస్‌జీఎస్టీ కింద రూ.37,314 కోట్లు, ఐజీఎస్‌టీ కింద రూ.82,907 కోట్లు సమకూరినట్లు ఆర్థిక శాఖ తెలిపింది. ఐజీఎస్‌టీ కింద ఈ స్థాయిలో వసూలవడం ఇదే తొలిసారి అని పేర్కొంది. ఇక, సెస్సుల రూపంలో రూ.10,355కోట్లు (వస్తువుల దిగుమతి నుంచి వసూలు చేసిన సుంకాలు కలిపి) వసూలైనట్లు పేర్కొంది. జీఎస్టీ వసూళ్లు రూ.1.4లక్షల కోట్ల పైనే నమోదవ్వడం వరుసగా ఇది 12వ నెల కావడం విశేషం. మార్చి నెలలో వసూళ్లు ఏకంగా రూ.1.60లక్షల కోట్లు దాటాయి. ఇప్పటి వరకు వసూలైన జీఎస్టీలో ఇది రెండో అత్యధికం. ఏప్రిల్ 2022లో అత్యధికంగా రూ.1.68లక్షలకోట్ల జీఎస్టీ వసూలు కావడం ఆల్‌టైం రికార్డుగాఉంది.

ఏడాదిలో రూ.18.10లక్షల కోట్లు..

2022-23 ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా రూ.18.10 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. అంటే సగటున నెలకు రూ.1.51 లక్షల కోట్లు వసూలయ్యాయి. అంతక్రితం ఆర్థిక సంవత్సరం (2021-22)తో పోలిస్తే ఈ వసూళ్లు 22 శాతం ఎక్కువ అని ఆర్థికశాఖ వెల్లడించింది.

దేశ విభజన పొరపాటున జరిగింది

(మొదటిపేజీ తరువాయి)

భారత్ (భారతదేశం, ఆధునిక ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవులు, పాకిస్థాన్, మయన్మార్, నేపాల్, టిబెట్, శ్రీలంకల్లో ఉన్న భాగాలతో కూడిన దేశం) అనేది వాస్తవమని చెప్పారు. విభజించబడిన భారతదేశం ఒక పీడకల అని వ్యాఖ్యానించారు. ఇతరులపై దాడులు చేసే సంస్కృతి భారత్‌ది కాదని... అయితే పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై మాత్రం భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేస్తూనే ఉంటుందని చెప్పారు.

పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పించండి..

(మొదటిపేజీ తరువాయి)

అన్నాడీఎంకే, స్వతంత్ర ఎమ్మెల్యేలు తీర్మానానికి మద్దతు పలికారు. రాష్ట్ర ఏర్పాటు తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంగానే తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి అసెంబ్లీలో తెలిపారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి శుక్రవారం ఉదయం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి మద్దతుగా అన్ని పార్టీల సభ్యులు మద్దతు తెలిపారు. ఆ తర్వాత ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించినట్లు స్పీకర్ ప్రకటించారు. ప్రతిపక్ష నేత శివ, డీఎంకే ఎమ్మెల్యేలు నాజిమ్, హనిఫాల్ కెనడీ, సెంధిల్కుమార్, బీజేపీ సభ్యులు, ఎన్నార్ కాంగ్రెస్ సభ్యులు సీఎం రంగస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ''మాకు పరిపాలించే హక్కు కావాలి, దానికి రాజ్యాధికారమే ఏకైక మార్గం. అసెంబ్లీలో పలు మార్లు లేవనెత్తినా కేంద్రం పరిశీలిస్తామని చెబుతుందన్నారు. ఇప్పుడు ప్రభుత్వ తీర్మానంగా కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం' అని రంగస్వామి చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తీర్మానం కోసం ఎమ్మెల్యేలందరూ ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను కలుస్తారని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి పుదుచ్చేరికి రాష్ట్ర హోదా లభిస్తుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

మలేషియాతో వాణిజ్యం.. ఇక మన రూపాయల్లోనూ..

(మొదటిపేజీ తరువాయి)

మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. ''అంతర్జాతీయ చెల్లింపులను రూపాయల్లో చేసేందుకు వీలుగా గతేడాది జులైలో ఆర్బీఐ అనుమతులిచ్చింది. అందుకు అనుగుణంగా.. ఇప్పుడు మలేషియాతో వాణిజ్యం ప్రస్తుతమున్న కరెన్సీలతో పాటు రూపాయల్లోనూ జరగనుంది. ఇందుకోసం కౌలాలంపూర్‌లోని ఇండియా ఇంటర్నేషనల్ బ్యాంక్ ఆఫ్ మలేషియా, భారత్‌లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో కలిసి ప్రత్యేక రూపీ వోస్ట్రో ఖాతాలను అందుబాటులోకి తెచ్చింది'' అని విదేశాంగ శాఖ వెల్లడించింది. దీంతో ఇరు దేశాల మధ్య ఇకపై ఎగుమతులు/దిగుమతుల ఇన్వాయిసింగ్, చెల్లింపులు, సెటిల్మెంట్ మన రూపాయల్లోనూ జరగనున్నాయి.

లావాదేవీలు ఇలా..

దేశీయ కరెన్సీలో క్రాస్-బోర్డర్ వాణిజ్య లావాదేవీలకు సంబంధించిన సవివర మార్గదర్శకాలను ఆర్బీఐ గతేడాది జులైలో జారీ చేసిన సంగతి తెలిసిందే. రూపాయల్లో వాణిజ్య లావాదేవీల సెటిల్మెంట్ కోసం, భాగస్వామి వాణిజ్య దేశానికి చెందిన బ్యాంకుల్లో రూపీ వోస్ట్రో ఖాతాలతో ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తారు. దేశీయ దిగుమతిదార్లు ఈ వ్యవస్థ ద్వారా చేసుకునే దిగుమతుల కోసం, వోస్ట్రో ఖాతాలకు రూపాయల్లో చెల్లింపు చేస్తారు. ఎగుమతిదార్లు విదేశాలకు ఎగుమతి చేసిన వస్తువులు, సేవలకు కూడా ఈ వ్యవస్థలో వోస్ట్రో ఖాతాల నుంచి రూపాయల్లోనే నిధులు అందుకుంటారు. విదేశీ కొనుగోలుదార్ల నుంచి భారతీయ ఎగుమతిదార్లు ముందస్తుగా సొమ్ము పొందే వెసులుబాటు కూడా ఇందులో ఉంది. రూపాయి మిగులు బ్యాలెన్స్‌ను పరస్పర ఒప్పందం ప్రకారం, అనుమతించదగిన మూలధనం, కరెంట్ ఖాతా లావాదేవీల కోసం వినియోగించుకోవచ్చని ఆర్బీఐ అప్పుడు వెల్లడించింది.

10 ఏళ్ల బాలుడి సాహసం..

(మొదటిపేజీ తరువాయి)

పణంగా పెట్టి మరీ మిత్రులను రక్షించి ఔరా అనిపించాడు. ఆ చిన్నారి ధైర్యసాహసాలను ఇప్పుడు గోవా అంతా ప్రశంసిస్తోంది. అసలేం జరిగిందంటే.. రాష్ట్ర రాజధాని పనాజీ నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుంబార్జువాలో గ్రామ దేవత ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా నలుగురు స్నేహితులు అక్కడికి వెళ్లారు. రంగులు చల్లుకుని ఆడుకున్నారు. అనంతరం దగ్గర్లోని నది వద్దకు వెళ్లారు. అయితే ప్రమాదవశాత్తూ వారిలో ముగ్గురు పిల్లలు నీటిలో జారి పడిపోయారు. వారికి ఈత రాక మునిగిపోయారు. ఇదంతా చూసిన మరో బాలుడు అంకుర్కుమార్ సంజయ్ ప్రసాద్ వెంటనే అప్రమత్తమయ్యాడు. తన ప్రాణాలను పణంగా పెట్టి నీటిలో దూకాడు. ఒకరి తరవాత ఒకరిని ఒడ్డుకు చేర్చాడు. సీపీఆర్ చేయడంతో వారు తేరుకున్నారు. అనంతరం స్థానికుల సాయంతో అంబులెన్స్‌కు ఫోన్ చేశాడు. ఎంతో ధైర్యసాహసాలు కనబరిచి ఆ బాలుర ప్రాణాలు కాపాడిన సంజయ్ పేరు రాష్ట్రవ్యాప్తంగా మార్మోగింది. దీంతో ఆ బాలుడికి రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష బహుమతిని ప్రకటించింది. శుక్రవారం సీఎం ప్రమోద్ సావంత్ చెక్కును అందించి ప్రశంసించారు. 'చిన్న వయసులో ధైర్యసాహసాలు ప్రదర్శించి తన స్నేహితులను కాపాడిన బాలుడిని కలవటం ఎంతో ఆనందంగా ఉంది. అంకుర్ సరైన సమయంలో తన సమయస్ఫూర్తితో తోటి పిల్లల జీవితాలను కాపాడాడు. అతని చూసి గోవా ఎంతో గర్విస్తోంది. అతని ప్రోత్సహించేందుకు రూ. లక్ష చెక్కును అందజేశాం. తనకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశిస్తున్నాను' అని సీఎం ప్రమోద్ సావంత్ శుక్రవారం ట్వీట్ చేశారు. దీంతో పాటు బాలుడుతో దిగిన ఫోటోను సీఎం సోషల్మీడియాలో పోస్టు చేశారు. అటు ప్రతిపక్ష నేతలు, అధికారులు బాలుడిని ప్రశంసించారు.

కొత్తగా వచ్చేదెవరు.. వెళ్లేదెవరు..!

అమరావతి, ఏప్రిల్ 1 (మనం న్యూస్): రాష్ట్రంలో మరోసారి మంత్రివర్గ విస్తరణ ఉంటుందా..? ఇప్పటికే రెండుసార్లు కేబినెట్ విస్తరణ చేసిన సీఎం వైఎస్ జగన్.. ముచ్చటగా మూడోసారి మార్పులు, చేర్పులు చేయాలని భావిస్తున్నారా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఏపీలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలు, ఇప్పుడున్న మంత్రుల రియాక్షన్‌ను బట్టి చూస్తే అక్షరాలా నిజమనిపిస్తోంది. నలుగురు మంత్రులకు ఉద్వాసన తప్పదనే మాటలు వినిపిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు ఏడాది మాత్రమే సమయం ఉంది. ప్రతిపక్ష పార్టీలన్నీ ఏయే నియోజకవర్గాల నుంచి ఎవర్ని బరిలోకి దింపాలి..? అసలు గెలుపు గుర్రాలెవరు..? ఏయే జిల్లాలో పార్టీ పరిస్థితులు ఎలా ఉన్నాయ్..? అనే నివేదికలు తెప్పించుకునే పనిలో నిమగ్నమయ్యాయ్. అయితే సీఎం జగన్ మాత్రం ఇందుకు భిన్నంగా అడుగులేస్తున్నారు. మంత్రివర్గ విస్తరణ చేసి.. ఆ తర్వాత సిట్టింగ్‌లలో ఎవరికి సీటివ్వాలి..? ఎవర్ని పక్కనెట్టాలి..? ఏయే నియోజకవర్గాల్లో ఎవర్ని మార్చాలి..? అని అందరి కంటే ముందుగానే వైసీపీ అధిష్ఠానం లెక్కలేసుకుంటోందట. వీటన్నింటికీ ముహూర్తం ఏప్రిల్ 3న ఖరారు కానుందనే వార్తలు ప్రస్తుతం ఏపీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అవుతున్నాయి. వాస్తవానికి డిసెంబర్‌లో జరిగిన ఎమ్మెల్యేల కీలక సమావేశంలో ఏప్రిల్ 3న ఎమ్మెల్యేల సీట్లు ఎవరికివ్వాలనేదానిపై క్లారిటీ ఇచ్చేస్తామని అధికారికంగానే ప్రకటన చేశారు. అందుకే ఎల్లుండి జరిగే ఎమ్మెల్యేల సమావేశంలో ఎమ్మెల్యేల వ్యవహారంపై లెక్క తేలిపోనుంది. ఇక మిగిలింది మంత్రివర్గ విస్తరణే.. దీనిపై కూడా అదేరోజు జగన్ ఫుల్ క్లారిటీ ఇచ్చేయనున్నారని వైసీపీ శ్రేణులు చెబుతున్నాయి. అయితే.. ఎన్నికలు ఏడాది మాత్రమే ఉండటంతో దీన్ని పీక్ టైమ్‌గా జగన్ భావిస్తున్నారట. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడంలో ముగ్గురు, నలుగురు మంత్రులు ఘోరంగా విఫలమయ్యారని వారిపైన జగన్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నారట. పనితీరు సరిగ్గా లేకపోయినా, శాఖకు న్యాయం చేయలేకపోయినా కచ్చితంగా తొలగింపులు ఉంటాయని ప్రతిసారి జగన్ ఖరాకండిగానే తేల్చిచెప్పేస్తుంటారు. అందుకే ఇప్పుడు నలుగురు మంత్రులను తప్పించి.. వారి స్థానంలో ఇద్దరు మాజీ మంత్రులు, ఇద్దరు కొత్తవారిని తీసుకునే యోచనలో జగన్ ఉన్నారట. మంత్రివర్గ విస్తరణ అనేసరికి ఆశావహులు, గతంలో చివరి నిమిషంలో పదవి మిస్సయిన నేతలంతా ఎంతో ఆశగా.. ఈసారైనా అదృష్టం తలుపు తడుతుందేమో అని ఎదురుచూస్తున్నారట. మరోవైపు.. ఇప్పటికే ఒకరిద్దరు మంత్రులను క్యాంప్ ఆఫీసుకు పిలిపించుకున్న జగన్.. ఎమ్మెల్యేల సమావేశంలోపే మిగిలిన ఆ ఇద్దర్ని కూడా పిలిపించి మాట్లాడుతారని సమాచారం. మరీ ముఖ్యంగా.. హోం మంత్రిని కూడా మారుస్తారని వార్తలు రావడం ఇప్పుడు పెద్ద చర్చకే దారితీసింది. ఇప్పటికే రెండుసార్లు మహిళను హోం శాఖ పీఠంపై కూర్చోబెట్టిన జగన్.. ఈసారి ఇందుకు భిన్నంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఇక కేబినెట్లోకి ఎవరొస్తున్నారనే దానిపై కూడా గత రెండు, మూడ్రోజులుగా సోషల్ మీడియా వేదికగా కొన్ని పేర్లు తెగ చక్కర్లు కొడుతున్నాయి. అయితే అధికార పార్టీకి చెందిన కొందరు ముఖ్య కార్యకర్తలే కొన్ని పేర్లను షేర్ చేస్తుండటంతో ఈ వార్తలకు బలం చేకూరినట్లయ్యింది. కేబినెట్లోకి వచ్చేవారిలో మాజీ మంత్రులు కొడాలి నాని, బాలినేని శ్రీనివాసరెడ్డి.. నెల్లూరు జిల్లాకు చెందిన కీలక నేత నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, ఉత్తరాంధ్రకు చెందిన సీనియర్ నేత, ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక శాసన మండలి నుంచి కూడా ఒకర్ని తీసుకోవాలని జగన్ భావిస్తున్నారట. మండలి నుంచి మర్రి రాజశేఖర్, తోట త్రిమూర్తులు, కవురు శ్రీనివాస్‌లలో ఒకర్ని మంత్రివర్గంలోకి తీసుకునే ఆలోచనలో జగన్ ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. మొత్తానికి చూస్తే.. ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ పైనే ఏపీ రాజకీయాల్లో తెగ చర్చ జరుగుతోంది. వైసీపీ వర్గాల్లో, సోషల్ మీడియాలో వస్తున్న మార్పులు, చేర్పుల జాబితాల వార్తల్లో నిజానిజాలెంత..? ఒకవేళ ఇదే నిజమైతే కేబినెట్ నుంచి ఔటయ్యేది ఎవరో..? మంత్రివర్గంలో చోటు దక్కించుకునేదెవరో..? అనేది తెలియాల్సి ఉంది. ఏదేమైనా ఇప్పుడు ఏపీ రాజకీయాలు, మంత్రివర్గ విస్తరణకు సంబంధించి మొత్తం వ్యవహారం ఏప్రిల్ 3 చుట్టూనే తిరుగుతోంది.

మూడు రాజధానులే మా విధానం

అమరావతి, ఏప్రిల్ 1 (మనం న్యూస్): మూడు రాజధానులే వైసీపీ ప్రభుత్వ విధానమని మంత్రి బొత్స సత్యనారాయణ మరోసారి పునరుద్ఘాటించారు. రూ.లక్షల కోట్ల ప్రజాధనం తీసుకొచ్చి అమరావతి గోతుల్లో పోయాలా? అని ఆయన వ్యాఖ్యానించారు. రాజధాని పేరుతో ఆర్థికంగా లబ్ధిపొందినవారే తప్ప నిజమైన రైతులెవరూ ఉద్యమంలో లేరని ఆరోపించారు. రైతులు టెంటు వేసుకుని కూర్చోవడం ఉద్యమ స్ఫూర్తా? అని బొత్స ప్రశ్నించారు. ఈ మేరకు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రాజధానుల విధానంతోనే వచ్చే ఎన్నికలకు వెళ్తామని బొత్స స్పష్టం చేశారు. విశాఖ నుంచి పాలన ప్రారంభించాలనేది తన అభిప్రాయమన్నారు. న్యాయ చిక్కులు, సాంకేతిక సమస్యలు లేకుంటే రేపటి నుంచే విశాఖలో పాలన ప్రారంభించాలనేదే తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు. ''ఊరంటే శ్మశానం కూడా ఉంటుంది. ఆ ఉద్దేశంతోనే అమరావతిని గతంలో శ్మశానం అన్నా. నివాసయోగ్యమైనందున అక్కడ ఇళ్ల స్థలాలు ఇస్తామంటున్నాం'' అని బొత్స తెలిపారు. విశాఖ రాజధాని సెంటిమెంట్‌ను ప్రజలు నమ్మలేదనే వాదనతో ఏకీభవించనన్నారు. ముందుస్తు ఎన్నికలపై బొత్స స్పందిస్తూ.. ఐదేళ్ల ప్రజలు పాలించాలని అవకాశమిచ్చారని.. ఆ అవకాశాన్ని ఎందుకు వదులుకుని ముందస్తుకు వెళ్తాం? అని బొత్స ప్రశ్నించారు.

ఆ ఓటమిని నా వైఫల్యంగా భావిస్తున్నా..

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ఓటమిపైనా బొత్స స్పందించారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని చెప్పారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పు ఎక్కడ జరిగిందో సమీక్షించుకుంటామన్నారు. ఉత్తరాంధ్రలో వైసీపీ అభ్యర్థి ఓడిపోవడంతన వైఫల్యంగానే భావిస్తున్నానని చెప్పారు.

దంచికొట్టనున్న ఎండలు..

(మొదటిపేజీ తరువాయి)

అంచానా వేసింది. ముఖ్యంగా బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో వడగాలల ప్రభావం పెరిగే అవకాశం ఉన్నట్లు ఐఎండీ డైరెక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు దక్షిణ ద్వీపకల్ప భారతదే శంలో, వాయువ్య భారతదేశంలో కొన్ని ప్రాంతాల్లోని చాలా ప్రాంతాల్లో సాధార ణం నుంచి సాధారణం కన్నా తక్కువ గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఇక మిగతా దేశంలో సాధారణం కన్నా అధిక ఉష్ణో గ్రతలు నమోదు కానున్నాయి. ఈశాన్య, వాయువ్య భారతంలోని కొన్ని ప్రాం తాలు, ద్వీపకల్ప ప్రాంతంలోని వివిక్త ప్రాంతాలను మినహాయించి దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం నుంచి సాధారణం కన్నా ఎక్కువ కనిష్ఠ ఉష్ణోగ్రత లు నమోదు అయ్యే అవకాశం ఉంది. ఏప్రిల్ నెలలో భారతదేశంలో సాధారణ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ బ్యూరో తెలిపింది. వాయువ్య, మధ్య, ద్వీపకల్ప ప్రాంతాల్లోని చాలా ప్రాంతాల్లో సాధారణం నుం చి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అవుతుందని, తూర్పు, ఈశాన్య భారతదేశంలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

జగన్‌కు ఎందుకు దూరమయ్యానో త్వరలోనే చెప్తా

(మొదటిపేజీ తరువాయి)

నుంచి ఎంతో కాలం దూరం జరగలేనన్న ఆయన.. ఏదో ఒకరోజు సమాధానం చెప్పాల్సిందేనన్నారు. ఒకరోజు ప్రెస్‌మీట్ పెట్టి అన్నీ వివరిస్తానని తెలిపారు. శనివారం నాడు మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అదానీ సంపద గురించి రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే.. దేశ ద్రోహమా అని నిలదీశారు. రాహుల్‌కు జరిగిన అన్యాయంపై కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అంతా స్పందించారని.. ఒక్క ఏపీ మినహా అంటూ విమర్శించారు. అయితే తాము చేసే పోరాట కార్యక్రమాలను అణచివేయవద్దని జగన్‌కు విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది..

భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, తమ స్వార్థప్రయోజనాల కోసం కొన్ని ప్రమాదకర పద్ధతులను కేంద్ర ప్రభుత్వం పాటిస్తోందని, ఉన్మాద మనస్తత్వం కలిగిన ప్రభుత్వాన్ని ఎదుర్కొంటున్నాం అని కేవీపీ వ్యాఖ్యానించారు. భారతదేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది.. భారతదేశానికి లక్షల కోట్ల అప్పు పెరుగుతుంటే.. అదానీకి మాత్రం ఆస్తులు పెరుగుతున్నాయని మండిపడ్డారు. మనం కట్టే ప్రతీ కరెంట్ బిల్లులో అదానీకి వాటా వెళ్తుందని.. అదానీ నుంచి ప్రధాని మోదీకి వాటా వెళ్తుందని సంచలన ఆరోపణలు చేశారు కేవీపీ.. ఇక, రాహుల్ గాంధీ ప్రశ్నించడం మొదలు పెట్టడంతో మోదీ ప్రభుత్వం తలక్రిందులైందన్న ఆయన.. అదానీని ప్రశ్నిస్తే దేశద్రోహం కింద పరిగణిస్తున్నారు. ఒక అవినీతి పరుడిని ప్రశ్నిస్తే దేశద్రోహం కిందకి వస్తుందా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దేశానికి సేవచేసిన కుటుంబం నెహ్రూ కుటుంబం.. 20 ఏళ్ల పార్లమెంటేరియన్ ప్రసంగాన్ని పూర్తిగా తొలగించడం దారుణం అన్నారు కేవీపీ.. ప్రపంచ చరిత్రలో ఇలాంటి పరిస్థితిని ఎక్కడా చూడలేదన్న ఆయన.. పార్లమెంటులో జరుగుతున్న ఈ అన్యాయాన్ని ప్రశ్నించాలి. బీసీలను రాహుల్ అవమానించారని ఎలా అంటారో నడ్డా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. పార్లమెంట్ సభ్యుడి అనర్హతపై సంతకం చేయాల్సింది రాష్ట్రపతి. రాహుల్ గాంధీ అనర్హత పత్రంపై రాష్ట్రపతి సంతకం చేశారా..? అని నిలదీశారు. కోర్టు తీర్పు రాకుండా బహిష్కరణకు గురయ్యారని ఎలా చెబుతారు..? నెహ్రూ వంటి దేశభక్తి కుటుంబానికి ఢిల్లీలో ఉండటానికి ఇల్లు కూడా లేదు. రాహుల్ గాంధీని తక్షణమే ఇల్లు ఖాళీ చేయాలనడం దుర్మార్గం అని ఫైర్ అయ్యారు. ఈ దుర్మార్గాన్ని ఈ దేశ పౌరులు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఏపీ నుంచి 25 మంది ఎంపీలు.. 11 మంది రాజ్యసభ సభ్యులు,151 మంది ఎమ్మెల్యేలున్నారు.. ఏ ఒక్క ఎంపీ అయినా రాహుల్ గాంధీ అనర్హత వేటు పై ప్రశ్నించారా..? అని నిలదీశారు కేవీపీ.. ఇలాంటి నేతలను మనం ఎన్నుకున్నందుకు సిగ్గుతో తలదించుకోవాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు కేవీపీ రామచంద్రరావు.

ప్లాన్ ప్రకారమే దాడి.. ఇది పిరికి చర్య..

అమరావతి, ఏప్రిల్ 1 (మనం న్యూస్): బీజేపీ నేత సత్యకుమార్‌పై దాడి వ్యవహారం కలకలం రేపుతోంది.. అయితే, ఈ ఘటనపై సీరియస్‌గా స్పందించారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు. శనివారం నాడు విజయవాడలో మీడియాతో మాట్లాడిన యన.. 1200 రోజుల రైతుల ఉద్యమానికి మద్దతుగా శుక్రవారం పార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ మద్దతు తెలిపి వస్తున్న సందర్భంలో ప్లాన్ ప్రకారం దాడి చేశారని మండిపడ్డారు. కారు అద్దాలు ధ్వంసం చేశారు.. ఆయనపై దాడికి పాల్పడ్డారు.. ఆయనతో ఉన్న సురేష్, యాదవ్ అనే వ్యక్తులను విచక్షణారహితంగా కొట్టారన్న ఆయన.. ఇది ప్రభుత్వ పిరికి చర్యగా అభివర్ణించారు. వైసీపీ మనుషులతో పోలీసుల సమక్షంలో ఇలాంటి అమానుష చర్యలను బీజేపీ ఖండిస్తుంది.. ఇలాంటి చర్యలు ఇకపై పునరావృతం కాకూడదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలీసుల నిర్లక్షంతోనే ఈ దాడి జరిగిందని ఆరోపించారు సోము వీర్రాజు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని.. ప్రభుత్వం ఈ ఘటనపై స్పష్టం చేయాలన్నారు.. ఎంపీ చేతకాని మాటలు అంటున్నాడు.. మేం వారిపై దాడి చేశాం అని.. ఇది అబద్దాల ప్రకటన అని తిప్పికొట్టారు. పూర్తిగా రెచ్చగొట్టే ధోరణిగా బీజేపీ భావిస్తోందన్న ఆయన.. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపాం.. ఈ ఘటనలో ఎవరెవరు ఉన్నారో స్పష్టంగా పేర్కొన్నాం అని తెలిపారు. ఈ ఘటనను ఖండిస్తున్నాం.. ఈ రోజు రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడుతున్నాం అన్నారు. ఈ దాడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తూ చంద్రబాబు డైరక్షన్ అని అనడం ఎందుకు? అని ప్రశ్నించారు సోము వీర్రాజు. ఈ మధ్య జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో అమరావతిలో రాజధాని ఉండాలని కేంద్రం పేర్కొంది. మసిపూసి మారాడు కాయలు చేసినట్లు వైసీపీ ప్రచారం చేస్తుందని విమర్శించారు. మేం ఎప్పుడు కట్టుబడి ఉంటాం.. రాజధానికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీయేనని స్పష్టం చేశారు.. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో కర్నూలు రాజధానిగా పెట్టాం అన్నారు.. అసలు, నాన్చి వేత ధోరణిగా మూడు రాజధానుల అంశం ఉంచి ఏమి సాధించారు..? అని నిలదీశారు బీజేపీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు.

అవినీతిని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?

(మొదటిపేజీ తరువాయి)

చర్య అని విమర్శించారు. పుట్టపర్తిలో టీడీపీ కార్యకర్తలపై దాడి చేశారని.. జగన్ అండతో వైసీపీ రౌడీ మూకలు పేట్రేగిపోతున్నాయని టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు. పల్లె రఘునాథరెడ్డి కారు ధ్వంసం చేయడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. పుట్టపర్తిని వైసీపీ ఎమ్మెల్యే అరాచకాలకు నిలయంగా మార్చారని ధ్వజమెత్తారు. వైసీపీ రౌడీ మూకలు దాడులు చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దాడి చేసిన వారిని వదిలేసి టీడీపీకార్యకర్తలపై లాఠీచార్జి చేస్తారా? అని నిలదీశారు.

ఏప్రిల్ 3 నుంచి ఒంటిపూట బడులు

అమరావతి, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ఏపీలో ఒంటిపూట బడులకు సంబంధించి ప్రభుత్వం ప్రొసీడింగ్స్ విడుదల చేసింది. ఈ నెల మూడో తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఉదయం 07:45 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతుల నిర్వహణ ఉంటుంది. ఏప్రిల్ 30వ తేదీ వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. స్కూల్ ముగిశాక మధ్యాహ్న భోజనం అందివ్వాలని ఉత్తర్వులు జారీచేసింది విద్యాశాఖ. ఒకటవ తరగతి నుండి తొమ్మిదో తరగతులకు ఉదయం 7.45 నుండి 12.30 వరకు ఒంటి పూట పాఠశాలలను ప్రకటించాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, ప్రైవేట్ గుర్తింపు పొందిన అన్‌ఎయిడెడ్ పాఠశాలలతో సహా అన్ని మేనేజ్‌మెంట్ పాఠశాలల్లో 03-4-2023 నుండి చివరి పని దినం వరకు అంటే 30-4-2023 వరకు వుంటాయి. ప్రత్యేకంగా టెన్త్ పరీక్షా కేంద్రాలు (రాష్ట్రవ్యాప్తంగా 3349 కేంద్రాలు) ఉన్న పాఠశాలల్లో, పరీక్ష రోజుల్లో (మొత్తం ఆరు రోజులు) తరగతులు ఉండవు. ఈ పాఠశాలలు 03.04.23 నుండి 30.04.23 వరకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సెలవు దినాలలో ఆరు రోజుల పాటు పరిహార తరగతులను నిర్వహించాలి. పరిహార తరగతులు కూడా హాఫ్ డే షెడ్యూల్‌ను అనుసరిస్తాయి. ఏప్రిల్ నెలలో 2వ శనివారాన్ని పని చేసేదిగా పరిగణించాలి. అన్ని పాఠశాలల్లో తగినంత తాగునీరు అందించాలి. బహిరంగ ప్రదేశాల్లో/ చెట్ల కింద తరగతులు నిర్వహించరాదని పేర్కొంది. విద్యార్థుల ఉపయోగం కోసం ప్రతి పాఠశాలలో కొన్ని ఓరల్ రీ-హైడ్రేషన్ సొల్యూషన్ సాచెట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించింది. ఏదైనా పిల్లవాడు సన్/హీట్ స్ట్రోక్ బారిన పడినట్లయితే, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో వాటిని ఉపయోగించాలి. మధ్యాహ్న భోజన సమయంలో స్థానికులతో సమన్వయంతో మజ్జిగ అందించాలని ప్రొసీడింగ్స్‌లో పేర్కొంది.

హజ్‌కు 3690 మంది యాత్రికులు ఎంపిక

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): దేశవ్యాప్తంగా ఉన్న యాత్రికులను ఎంపిక చేసేందుకు హజ్ కమిటీ న్యూఢిల్లీలో డ్రాను నిర్వహించింది. తెలంగాణ రిజర్వ్‌డ్ కేటగిరీలకు చెందిన 3,690 మంది యాత్రికులు, జనరల్ కేటగిరీతో సహా శుక్రవారం లాట్ డ్రా ద్వారా ఎంపికయ్యారు. హజ్ 2023 కోసం రాష్ట్రానికి 3,743 మంది యాత్రికుల కోటా కేటాయించబడింది. తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ సలీమ్ తెలిపిన వివరాల ప్రకారం, తెలంగాణ నుంచి 8659 దరఖాస్తులు రాగా, 8104 మంది యాత్రికులను లాట్ డ్రాలో చేర్చారు. 70 ఏళ్ల రిజర్వ్‌డ్ కేటగిరీలో, 479 మంది, మహర్మ్ లేని 76 మంది మహిళలు లాట్లు తీసుకోకుండానే ఎంపికయ్యారు. ఈ సంవత్సరం 4,314 మంది భారతీయ మహిళలు 'మెహ్రం (పురుష సహచరుడు)' లేకుండా హజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇది 2018లో తీర్థయాత్రలో మహిళలతో పాటు మగ సహచరుడిని బలవంతం చేయకుండా చేసిన సంస్కరణ తర్వాత అతిపెద్దది అని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లిం జనాభాను బట్టి హజ్ కోటా కేటాయిస్తారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా మేం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల్లో తన వైఫల్యం ఉందన్న బొత్స సత్యనారాయణ రాజీనామా చేయొచ్చుగా అని చంద్రబాబు అన్నారు. ఏప్రిల్ ఫూల్ అనే పదం జగన్‌కి సరిగ్గా సరిపోతుందని ఎద్దేవా చేశారు. ప్రజలందర్నీ ఎల్లకాలం ఫూల్స్ చేయొచ్చనే భ్రమలో ఉన్నారని.. కానీ, ప్రజలంతా కలిసి ఆయనను ఫూల్ చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. పుట్టిందే రాష్ట్ర విధ్వంసం కోసం అన్నట్లుగా జగన్ ఉన్నారని ధ్వజమెత్తారు. ఈ ముఖ్యమంత్రి చెడు ఆలోచనలు అంచనా వేయటం కష్టమేమో కానీ, అతని భవిష్యత్తు ఏంటో ప్రజలంతా అంచనా వేస్తున్నారని చెప్పారు. గతంలో ఏది మంచి? ఏది చెడు? అనే విశ్లేషణ ఉండేదని.. ఇప్పుడు ఎదురుదాడి తప్ప మరొకటిలేదని తెలిపారు. 175 స్థానాల్లో వైసీపీని ఓడించడమే తమ లక్ష్యమన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీకి ఉన్న 23 మంది సభ్యుల బలంతోనే ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకున్నామని చెప్పారు. తమ పార్టీ నుంచి ఎమ్మెల్యేలను తీసుకెళ్లిన వైసీపీ తిరిగి నిందలు వేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి ఏ ఎమ్మెల్యే వచ్చినా రాజీనామా చేసి రావాలని జగన్ అసెంబ్లీలో అనలేదా? అని చంద్రబాబు ప్రశ్నించారు. నీతిమాలిన పనులు చేస్తూ తిరిగి తెలుగుదేశంపై నిందలు వేస్తారా అని నిలదీశారు. ఎమ్మెల్యే కోటాలో తెలుగుదేశానికి రావాల్సిన ఒక సీటు కోసం పోటీ చేయడం అనైతికమనడం బుద్ధిలేని తనం కాక మరేంటని ఆక్షేపించారు.

భారత్‌కు ఇది గౌరవ విజయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: భారత్ నుంచి రక్షణ రంగ ఎగుమతులు ఆల్ టైం గరిష్ఠానికి చేరుకున్నాయి. 2022- 23 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా రూ.15,920 కోట్ల మేర రక్షణ ఉత్పత్తులు, సాంకేతికతలను విదేశాలకు సరఫరా చేసినట్లు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. దేశ ప్రగతికి ఇదో నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఈ ఘనతపై హర్షం వ్యక్తం చేశారు. ఈ రంగంలో చేపట్టిన సంస్కరణలు మంచి ఫలితాలు అందిస్తున్నాయని చెప్పారు. '2022- 23లో దేశ రక్షణ ఎగుమతులు రూ.15,920 కోట్లతో ఆల్ టైమ్ గరిష్ఠానికి చేరుకున్నాయి. భారత్‌కు ఇది గొప్ప విజయం' అని రాజ్‌నాథ్ సింగ్ శనివారం ట్విటర్ వేదికగా తెలిపారు. ఈ ట్వీట్‌పై ప్రధాని మోదీ స్పందిస్తూ.. 'ఎక్సలెంట్. భారతీయుల ప్రతిభ, 'మేక్ ఇన్ ఇండియా' పట్ల గల ఉత్సాహానికి ఈ గణాంకాలే నిదర్శనం. ఈ రంగంలో చేపట్టిన సంస్కరణలు మంచి ఫలితాలు అందిస్తున్నాయని ఇది నిరూపిస్తోంది. భారత్‌ను రక్షణ ఉత్పత్తుల కేంద్రంగా మార్చే ప్రయత్నాలకు కేంద్రం మద్దతు ఇస్తూనే ఉంటుంది' అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. రూ.1.75 లక్షల కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తుల తయారీతోపాటు 2024-25 నాటికి ఈ ఎగుమతులను రూ.35 వేల కోట్లకు చేర్చాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకొంది. ఈ క్రమంలోనే.. 'మేక్ ఇన్ ఇండియా' స్ఫూర్తితో దేశీయ రక్షణ ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహించేందుకు అనేక చర్యలు తీసుకుంటోంది. అధికారిక వివరాల ప్రకారం.. 2021-22 ఆర్థిక సంవత్సరంలో దేశ రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు రూ.12,814 కోట్లు, 2020-21లో రూ.8,434 కోట్లు, 2019-20లో రూ.9,115 కోట్లు, 2018-19లో రూ.10,745 కోట్లుగా ఉంది.

టీటీడీ హుండీకి కాసుల వర్షం..

(మొదటిపేజీ తరువాయి)

నగదు, ఇతర విలువైన వస్తువులను స్వామివారికి సమర్పిస్తున్నారు. ఈ క్రమంలో ప్రతీ నెలా స్వామివారి ఆదాయం పెరుగుతూ వస్తోంది. 2022 సంవత్సరంలో అంటే జనవరి నెల నుంచి డిసెంబర్ నెల వరకు 2.37 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. హుండీ ఆదాయం రూ 1,450 కోట్లు సమకూరిందని టీటీడీ అధికారులు తెలిపారు. అత్యధికంగా గతేడాది ఆగస్టు నెలలో 140.34 కోట్ల ఆదాయం సమకూరడం గమనార్హం. 2021 (జనవరి నుంచి డిసెంబర్ నెల వరకు) సంవత్సరంలో 1.04 కోట్ల మంది భక్తులు దర్శించుకోగా రూ. 833.41 కోట్లు ఆదాయం సమకూరింది.

టీటీడీ 2023-24 వార్షిక బడ్జెట్ రూ.4,411.68 కోట్లు

తిరుమల దేవస్థానంలో ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్, అగరుబత్తీల రెండో యూనిట్ ప్లాంట్‌ను ప్రారంభించారు. తిరుపతిలోని ఎస్వీ గో సంరక్షణశాలలో ఈ ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్, అగరుబత్తీల రెండో యూనిట్‌ను టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ప్రారంభించారు. ప్రతీరోజూ దేవస్థానంకు అవసరమయ్యే 3 వేల నుంచి 4 వేల లీటర్ల పాలను స్థానికంగానే ఉత్పత్తి చేయాలనుకున్నామని తెలిపారు. ఇందులో భాగంగా గోవులకు అవసరమయ్యే దాణాకోసం రూ.11 కోట్లతో ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ నిర్మించడం జరిగిందని తెలిపారు.

తిరుమల నడకమార్గాల్లో దివ్యదర్శనం

- టోకెన్లు జారీ పునఃప్రారంభం
- ప్రయోగాత్మకంగా పరిశీలించనున్న టీటీడీ

తిరుపతి (టీటీడీ), ఏప్రిల్ 1, మనం న్యూస్: తిరుమల నడకమార్గాల్లో దివ్యదర్శనం టోకెన్ల జారీని టీటీడీ శనివారం ఉదయం నుండి పునఃప్రారంభించింది.కోవిడ్ నేపథ్యంలో గత మూడు సంవత్సరాలుగా టీటీడీ దివ్యదర్శనం టోకెన్ల జారీని నిలిపి వేసింది. అయితే భక్తుల కోరిక మేరకు అలిపిరి నడక మార్గంలో గాలిగోపురం వద్ద 10 వేలు, శ్రీవారిమెట్టు మార్గంలో 1250వ మెట్టు చేంత 5 వేల దివ్యదర్శనం టోకెన్లను ఏప్రిల్ 1వ తేదీ నుండి కేటాయిస్తున్నారు.భక్తులు నేరుగా తమ ఆధార్ కార్డుతో హాజరైతేనే టోకెన్లు జారీ చేస్తారు. టీటీడీ కొద్దిరోజులపాటు ప్రయోగాత్మకంగా దివ్యదర్శనం టోకెన్ల జారీని పరిశీలించనుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టోకెన్లు పొందాలని కోరడమైనది.

ఘనంగా ఈస్ట్ ఎంపీపీ ప్రభుత్వ పాఠశాల 91 వ వార్షికోత్సవం

రామసముద్రం, ఏప్రిల్ 1, మనం న్యూస్: రామసముద్రం మండల కేంద్రంలోని ఈస్ట్ ఎంపీపీ ప్రభుత్వ పాఠశాల నందు 91వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే హేమలత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో సురేష్ బాబు మండల విద్యాశాఖ అధికారిని హేమలత గతం కంటే ఇప్పుడు పాఠశాల ఎంత అభివృద్ధి చెందని పిల్లలు కూడా ప్రైవేటు పాఠశాలకు దీటుగా చదువుకుంటున్నారని హేమలత అన్ని విధాల పాఠశాలను అభివృద్ధి చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.కనక పిల్లలు క్రమశిక్షణతో బాగా చదువుకొని మరింత అభివృద్ధి చెందాలని తెలిపారు.ఇక్కడికి తల్లిదండ్రులు ఉత్సాహంతో వచ్చి పిల్లలను ఎంత ప్రోత్సహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.చివర్లో విద్యార్థులు చేసిన దండాలు దండాలు అమ్మోరు తల్లి అనే నృత్యం తల్లిదండ్రులు ఈ విధంగా పిల్లలు నృత్యం చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత,హై స్కూల్ హెచ్ఎం గాయత్రి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మురళీ మోహన్, వసుంధర దేవి, సంధ్యా రాణి, జ్యోతి రాణి, రెడ్డమ్మ, శైలజ, దామోదర్ రెడ్డి, డాన్స్ మాస్టర్ హరి ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభించిన వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు

బంగారుపాలెం, ఏప్రిల్ 1, మనం న్యూస్: మండలంలోని సరకల్లు సచివాలయంను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురుకువారిపల్లి ప్రకాష్ రెడ్డి సరకల్లు కత్తి సుధాకర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా శనివారం వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి. కత్తి సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రములో జిల్లాలో మండలాల్లో సచివాల కేంద్రాలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇందులో భాగంగా తవణంపల్లి మండలం సరకల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ కత్తి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రూ 40 లక్షలు తో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయాన్ని ప్రారంభించిన నాయకులు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సచివాలయ వ్యవస్థను తీసుకొని వచ్చారని తద్వారా గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని వివరించారు మన ప్రభుత్వం తీసుకుని వచ్చిన ఈ సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. హరికృష్ణ రెడ్డి, ఎంపీటీసీ బుజ్జి స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో పలువురు ప్రముఖులు

కాణిపాకం, ఏప్రిల్ 1, మనం న్యూస్ : శ్రీ స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకునేందుకు చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు , (వాసు) మరియు పెనుగొండ శాసనసభ్యులు శంకర్ నారాయణ దర్శనం కొరకు విడివిడిగా విచ్చేశారు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు అనంతరం ఆలయ అలంకార మండపంలో వేద పండితులచే ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాలను ఆలయ ఈవో వెంకటేష్ అందజేశారుఈ కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, బాలాజీ నాయుడుతదితరులు పాల్గొన్నారు.

సీఎం ఢిల్లీ పర్యటనల వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేదేమీలేదు

- జనసేన నాయకులు డాక్టర్. మైఫోర్స్ మహేష్

మదనపల్లి, ఏప్రిల్ 1, మనం న్యూస్ ప్రతినిధి: సీఎం ఢిల్లీ పర్యటనల వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేదేమీలేదని జనసేన నాయకులు డాక్టర్. మైఫోర్స్ మహేష్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనపై ఉన్న కేసులతో పాటూ వైయస్ వివేకానందరెడ్డి కేసు నుండి అవినాష్ రెడ్డిని బయట పడెయ్యాలన్నా నేపథ్యంలో వరుస ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షాలతో తరచూ కలుస్తూ కేసులను తమకు అనుకూలంగా మార్చుకునేందుకే తప్ప రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదా అడిగిన పాపాన పోలేదని వాపోయారు. విజయవాడ, విశాఖ పట్నం మెట్రో రైల్ గురించి అడగలేదని, మదనపల్లి, బెంగళూరు రైల్వే లైన్ లకు సంబందించిన ఉసే లేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వంతో ప్రత్యక్ష పొత్తు ఉండేది ఒక్క వైసీపీ పార్టీకే అనీ, స్పెషల్ స్టేటస్ పై ప్రతిసారి పవన్ కళ్యాణ్ పై నిందలు వేయడం తగదని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వంతో అన్ని విధాల సఖ్యతతో ఉన్నది కేవలం సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే అని, ఇప్పుడు కర్ణాటకలో జరగబోయే ఎన్నికలకు పెద్ద మొత్తంలో డబ్బులు పంపించి బిజెపి ప్రభుత్వాన్ని గెలిపించేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటివరకు కూడా సీఎం తన సొంత లాభం కోసమే ఢిల్లీ పర్యటన చేస్తున్నారు తప్ప రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం కానీ, రాష్ట్ర అభివృద్ధి కోసం కానీ ఢిల్లీ పర్యటనలు చేసిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో పవన్ కళ్యాణ్ ఒక్కడే ముందున్నాడన్నారు. అదేవిధంగా విశాఖ ఉక్కు కర్మాగారం విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఎదిరించినది ఒక్క జనసేన అధినేతేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గానీ, ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు గానీ కేంద్రాన్ని ప్రశ్నించకపోవడం వెనుక వారు చేసిన అవినీతి వ్యవహారాలే కారణమన్నారు. ఆంధ్రప్రదేశ్ నందు అవినీతి రహిత పాలన అందించాలంటే అది ఒక్క పవన్ కళ్యాణ్ కే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర రాజకీయాలలో మచ్చలేని నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమే అని ధీమా

వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ కి ఓట్లు వేసి పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకురాలు మల్లిక, శోభ, రూప, సునీత, జనసేన పార్టీ నాయకులు శ్రీనాథ్, గంగాధర, లక్ష్మీపతి, సోను, నాగేంద్ర, హర్ష, దేవా తదితరులు పాల్గొన్నారు

3 నుండి 5వ తేదీ వరకు తిరుమల శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

తిరుమల, ఏప్రిల్ 1, మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 3 నుండి 5వ తేదీ వరకు మూడు రోజులపాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీ. ఏప్రిల్ 3వ తేదీన ఉదయం 7 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేశారు.

ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు. రెండవరోజు ఏప్రిల్ 4న శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామివారు ఉదయం 8 నుండి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 5న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారితో పాటుగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు. వసంత ఋతువులో శ్రీ మలయప్ప స్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. వసంతోత్సవాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 4న అష్టదళ పాదపద్మారాధన, ఏప్రిల్ 3 నుండి 5వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

వైయస్సార్ ఆసరా వారోత్సవాలకు బ్రహ్మరథం పట్టిన అక్క చెల్లెమ్మలు

రేణిగుంట, ఏప్రిల్ 1, మనం న్యూస్: : వెయస్సార్ ఆసరా వారోత్సవాలలో భాగంగా శనివారం రేణిగుంట మండలం ఆర్ మల్లవరం జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఏర్పేడు రేణిగుంటకు సంబంధించి ఆసరా వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఆసరా సంబరాల్లో భాగంగా జగనన్న చిత్రప టానికి పాలాభిషేకం నిర్వహించి మహిళలు అభిమా నం చాటుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతూ అనునిత్యం శ్రమిస్తున్న జగనన్నను ఆశీర్వదించడానికి ఇక్కడికి విచ్చేసిన మహిళలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలో దాదాపు 50276 మంది అక్క చెల్లెమ్మలకు దాదాపు 51 కోట్ల 40 లక్షల రూపాయలు ఈరోజు మీ బ్యాంకు ఖాతల్లో నగదు జమవుతుందని తెలిపారు.ప్రతి మహిళను లక్షాధికరిని చేయ డానికి జగనన్న అడుగులు వేస్తున్నారు అని మీకోసం అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన,వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ, వై.ఎస్.ఆర్ చేయూత మొదలైన పథకాలు ప్రవేశపెట్టార న్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పసుపు కుంకుమ పేరుతో, డ్వాక్రా రుణాలు మాఫీ అని మీ అందరికీ గ్రాఫిక్స్ సినిమా చూపించారు,రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసేనాడు.జగనన్న ఒక విజన్ ఉన్న నాయకుడు, రాబోయే 20 సంవత్సరాలలో రాష్ట్రాన్ని అన్నీ విధాలా అభివృది పథకం లో సరైన నాయకుడు వచ్చాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఇంచార్జ్ బియ్యపు శ్రీ పవిత్ర రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి ఓడూరు గిరిధర్ రెడ్డి,ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, జడ్పీటీసీలు సంధ్యారాణి, తిరుమలయ్య,వైస్ ఎంపీపీలు సుజాత, జనార్దన్ రెడ్డి,శ్రీను యాదవ్, సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ యాదవ్, రమణయ్య యాదవ్, దయాకర్ రెడ్డి, గంగయ్య, బత్తి శెట్టి, మునికృష్ణారెడ్డి, యోగేశ్వర్ రెడ్డి,కృష్ణ, శేషారెడ్డి,మాజీ కౌన్సిలర్ కంట ఉదయ్ కుమార్,ఎం శ్రీనివాసులు రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు ఎన్టిఆర్ మెమోరియల్ ట్రస్ట్‌చే మెగా ఉచిత వైద్య శిబిరం

రామకుప్పం, ఏప్రిల్ 1, మనం న్యూస్: రామకుప్పం స్థానిక శ్రీ వళ్ళిదేవసేన శ్రీ సుబ్రహ్మణ్యస్వామీ ఆలయం వద్ద సోమవారం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పం పీ. ఈ. ఎస్ వైద్యులచే ఉచిత మెగావైద్యశిబిరం జరుగుతుందని శనివారం మండల టి. డి . పీ శ్రేణులు తెలిపారు ఎన్. టి. ఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్యశిబిరం జరుగుందని తెలిపారు. ఈ శిబిరంలో బీ పి .షుగరు. గుండె సమస్యలు థైరాయిడ్ కడుపునొప్పి ఊపిరితిత్తుల సమస్య క్యాన్సర్ గడ్డలు శరీరంపై అన్ని రకముల గడ్డలు మూత్రకోస వ్యాధులు కిడ్నీ వ్యాధులు కిడ్నీలో రాళ్లు కాళ్ల నరాలు వాపులు మెదడులో కనితులు .చెవి .ముక్కు. గొంతు. సమస్యలు చిన్నపిల్లలకు అన్ని రకములైన సమస్యలు శ్రీ గర్భకోస వ్యాధులు చర్మవ్యాధులు కంటి సమస్యలు కీళ్ల నొప్పులు నడుమునొప్పి దీర్ఘకాలిక వెన్నునొప్పి విరిగిన ఎముకలకు మొదలగు వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందిస్తారని తెలిపారు శిబిరంలో ప్రత్యేకంగా వైద్యుల సలహా మేరకు బీపీ షుగర్ టెస్ట్ ఉచితం గా చేయబడునుఈ శిబిరములో శాస్త్ర చికిత్సకు ఎంపిక చేసిన రోగులకు పీ. ఈ. ఎస్ హాస్పిటల్ లో ఉచితంగా ఆపరేషన్లు చేయబడును ఈ శిబిరంలో పాల్గొను రోగులు ఆదారు బియ్యం కార్డు జెరాక్స్ కాపీలు మొబైల్ నెంబర్ తీసుకొని రావాలన్నారు ఆరోగ్యశ్రీ ఇ.హెచ్.ఎస్. పథకం నందు సేవలు పొందుటకు ఎంపికైన లబ్ధిదారులకు పూర్తిగా ఉచితంగా శాస్త్రచికిత్సలు చేయబడుతుందన్నారు ఈ కార్యక్రమంలో టి. డి. పీ కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు మాజీ సి. ఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ మండల పార్టీ అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి రాష్ట్రఎస్సీ సెల్ అధ్యక్షుడు మునస్వామీ నరసింహులు టి. వి రవి చంద్ర సుబ్రహ్మణ్యం మంజునాథ్ ఆదిల్ బాలు శ్రీనివాసులు వెంకటరమణ రఘు క్లస్టర్ యూనిట్ అధ్యక్షులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

- విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు
- విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా..
- పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు..
- నియోజవర్గ స్థాయిలో ల్యాప్ టాప్ లు
- మండల స్థాయిలో ట్యాప్ లు అందజేస్తాం..
- మోహిత్ రెడ్డి

తిరుపతి, ఏప్రిల్ 1, మనం న్యూస్: పది పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు తిరుపతి రూరల్ ఎంపీపీ, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. పది పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మీ తల్లిదండ్రులతో పాటు చదువుతున్న పాఠశాలకు, మండలానికి, నియోజకవర్గానికి గొప్ప పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. శనివారం తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులను పరీక్ష కిట్లను మోహిత్ రెడ్డి పంపిణీ చేశారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో ఈ నెల 3వ తేదీ నుంచి పది పబ్లిక్ పరీక్షలు రాయనున్న క్రమంలో విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచనల మేరకు ప్యాడ్, జామెంటరీ బాక్స్, లాంగ్ స్కేల్, పెన్సిల్, రెండు పెన్నులు, రబ్బరు, మెండర్ తో కూడిన కిట్టును వితరణగా అందజేశారు. దాదాపు వంద పాఠశాలలో 2,500 మంది విద్యార్థులను పరీక్ష కిట్లు అందజేశారు. సాధారణంగా పబ్లిక్ పరీక్షలంటే ఒత్తిడి తో కూడుకున్నదని.. ఒత్తిడికి గురికాకుండా ఉండాలని మోహిత్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివిన విద్యార్థులు ప్రయత్నలోపం లేకుండా పరీక్ష రాయాలని సూచించారు. అప్పుడే ఫలితం దక్కుతుందని తెలియజేశారు. విద్యార్థులను విద్యా పరంగా మరింత ప్రోత్సహించేందుకు పబ్లిక్ పరీక్షల్లో నియోజకవర్గ స్థాయిలో ప్రథమంగా నిలిచిన విద్యార్థులకు ల్యాప్ టాప్ లను, మండల స్థాయిలో ట్యాప్ లను అందజేయనున్నట్లు ఇప్పటికే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్య పట్ల నిర్లక్ష్యం చేయరాదని విద్యార్థులకు హితవు పలికారు. జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ శేఖర్ పది పరీక్ష సామాగ్రిని అందించడంతో పాటు విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తనయుడు ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వైస్ ఎంపీపీ యశోద, తిరుచానూరు ఎంపీటీసీ నరేష్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రా రెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకుడు బొందు సుబ్రమణ్యం రెడ్డి, ఇతర పంచాయతీల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

మానవసేవయే మాధవసేవ

- ఎస్వి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి

తిరుపతి, ఏప్రిల్ 1, మనం న్యూస్: కరకంబాడి రోడ్ లో ఉన్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల నందు జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు ప్రత్యేక శిబిరాన్ని దత్తత గ్రామాలైనటు వంటి వెంకటాపురం, అన్నాసంపల్లి నందు నిర్వహించారు. ఈ ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవ వేడుకలలో ఎస్వి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తూ గ్రామాలకు అవసరమైనటువంటి మొక్కలను ,ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు కళాశాల విద్యార్థులు ఎల్లవేళలా ముందుంటారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఈ ఏడు రోజులు ప్రత్యేక శిబిరంలో భాగంగా మొక్కలు నాటడం, శ్రమదానం, కరోనా పై అవగాహన కార్యక్రమం ,ఆటల పోటీలు మొదలైన వాటిని నిర్వహించి ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి చివరి రోజున బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ టి. చంద్రయ్య, డాక్టర్ సి చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి చంద్రశేఖర రావు, అధ్యాపకులు అంజన్ కుమార్ రెడ్డి ,సుధాకర్, విభాగాధిపతులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వైకాపా లీడర్ వెంకటరమణారెడ్డి ఆకస్మిక మృతి

- నేడు అంత్యక్రియలు

కురబలకోట, ఏప్రిల్ 1, మనం న్యూస్: కురబలకోట మండల వైఎస్సార్ సీపీ పిచ్చలవాండ్లపల్లె గ్రామ కీలక నాయకులు లక్కసముద్రంకు చెందిన దయ్యాల వెంకటరమణారెడ్డి (60) శనివారం అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆదివారం ఉదయం స్వగ్రామం బోడివారిపల్లెలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబీకులు తెలిపారు. ఇతను పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. పార్టీ కార్యక్రమాల్లో ముందుండేవారు. ఏ కార్యక్రమమైనా చురుగ్గా పాల్గొనేవారు. ఇతని మృతిపట్ల ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బైసాని జ్యోతి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి, వైస్ ఎంపీపీ ఎన్ వి. రమణారెడ్డి తదితరులు సంతాపం తెలిపారు

ఎంపీ మిథున్ రెడ్డికు పుష్పగుచ్ఛంతో స్వాగతం

- స్వాగతం పలికిన 22వ కౌన్సిలర్ ముబీనా, వైసిపి నాయకులు సలీం

మదనపల్లి, ఏప్రిల్ 1, మనం న్యూస్ ప్రతినిధి : వైయస్సార్ ఆసరా పథకం కింద మహిళా సంఘాలకు మంజూరైన చెక్కుల పంపిణీకి హాజరైన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిను 22వ వార్డు కౌన్సిలర్ ముబీనా, వైసీపీ యువ నాయకులు సలీం ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. మదనపల్లి జడ్పీ హైస్కూల్లో వైయస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ నిర్వహించారు. 22వ వార్డు పరిధిలోనే జెడ్పీ హైస్కూల్ ఉండడంతో కౌన్సిలర్ ముబీనా, వైసిపి నాయకులు సలీం ఆధ్వర్యంలో మిథున్ రెడ్డి కు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వార్డులో చేపట్టిన అభివృద్ధి పథకాలు, చేపట్టు పోయే అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి ఎంపీకి సలీం వివరించారు. వీరి వెంట వైసిపి మహిళా నాయకురాలు భార్గవి రెడ్డి పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి సర్వం సిద్ధం

శాంతిపురం, ఏప్రిల్ 1, మనం న్యూస్: మండల సచివాలయం కేంద్ర ఆవరణలో ఆదివారం ఈ కార్యక్రమాన్ని నేతలు అధికారులు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు, ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి,మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, జిల్లా బిసి అధ్యక్షుడు ఎం సుబ్రహ్మణ్యం,అధికారులు ఏపిఎం గ్రీటా తదితరులు పర్యవేక్షించారు. సుమారు 3000 మంది మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు పాత్రికేయులకు తెలిపారు. మండల యూత్ అధ్యక్షుడు విజయ్ కుమార్, ఏఎంసి సభ్యుడు విద్యాసాగర్,ఎంపీటీసీలు రమేష్ కుమార్, దేవేంద్రన్, నేతలు సుబ్రమణ్యం ఆర్ అండ్ రామచంద్ర, గంగాధర్, కృష్ణమూర్తి మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు మళ్ళీ మీ ఆశీస్సులు కావాలి

మదనపల్లి, ఏప్రిల్ 1, మనం న్యూస్ ప్రతినిధి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగేళ్ల కాలంలో ఎన్నో పథకాలతో ప్రజలకు మంచి చేశారని... రాబోవు ఎన్నికల్లో మళ్లీ మీ ఆశీస్సులు జగనన్న పైన ఉండాలని రాజంపేట ఎంపీ, లోకసభ ప్యానల్ స్పీకర్,లోకసభ వైసీపీ పక్ష నేత, ఉభయగోదావరి జిల్లాల వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తెలిపారు. శనివారం మదనపల్లి పట్టణం, రూరల్ మండలంలో మహిళా పొదుపు సంఘాల మహిళలకు వైయస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న మీకు తోడుగా ఉన్నారని, చెప్పిన తేదీకి మీ అకౌంట్లో డబ్బులు పడేలా కృషి చేస్తున్నారని చెప్పారు. చంద్రబాబు 14 ఏళ్ల సీఎంగా ఉన్నప్పటికీ జగనన్న నాలుగేళ్ల పాలనలోనే ఎక్కువగా అభివృద్ధి జరిగింది అని చెప్పారు . 2014 ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేరలేదన్నారు. బంగారు రుణాలు మాఫీ చేస్తానని, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. 2019 ఎన్నికలకు నెల ముందు పదివేల రూపాయలు పసుపు కుంకుమ కింద అక్క, చెల్లెమ్మలకు డబ్బులు ఇచ్చినా అంతకుముందు చేసిన మోసానికి చంద్రబాబును చిత్తుగా ఓడించారని గుర్తు చేశారు. అంతేకాకుండా ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని కూడా బాబు మోసం చేశారని మహిళలకు తెలియజేశారు. అదే జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం చేరేలా కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి పథకం వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో పోస్టర్ల ద్వారా అతికించడం జరిగిందన్నారు. ఈ నాలుగేళ్ల పాలనలో రెండేళ్లు కరోనాతో ఇబ్బంది పడ్డామని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఏ ఒక్క పథకం ఆగకుండా పేద ప్రజలను ఆదుకునేలా జగనన్న కృషి చేశారని కొనియాడారు.ముఖ్యంగా అమ్మఒడి, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, ఫీజు రీయింబర్స్మెంట్, రైతు రుణమాఫీ, నాలుగు నేడు కింద విద్యాలయాల అభివృద్ధి, వైద్య ఆరోగ్య శాఖ వంటి పథకాలతో పేద ప్రజలు, రైతులు, మహిళలు, విద్యార్థులను ఆదుకోవడం జరిగిందన్నారు. జగనన్న అంటే ఒక నమ్మకంగా రాష్ట్ర ప్రజలకు పాలన అందిస్తున్నట్లు కొనియాడారు. చంద్రబాబుకు జగన్మోహన్ రెడ్డికి ఉన్న తేడా మహిళలు గుర్తించాలని సూచించారు. టిడిపి అధికారంలోకి వస్తే వసతి, విద్యా దీవెన పథకాలను ఆపివేస్తామని నారా లోకేష్ అంటే, మరో మాజీ మంత్రి జవహర్ అమ్మ ఒడి పథకాన్ని నిలిపివేస్తామని చెప్పడం జరిగిందన్నారు. జగనన్న మాటపై కట్టుబడి మంచి మనసుతో పాలన సాగిస్తున్నట్లు చెప్పారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడితే దాన్ని కూడా అడ్డుకునేలా చంద్రబాబు కోర్టుకెళ్లడం సమంజసమా అని ప్రశ్నించారు. టిడిపి నాయకుల బిడ్డలేమో కార్పొరేట్ స్కూల్లో చదివిస్తున్నారని గుర్తు చేశారు. నాడు నేడు కింద అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి, విద్యార్థులకు మంచి భోజనం, యూనిఫామ్, షూస్ అందించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి పేదవానికి నివాస గృహాలు మంజూరు చేసి సొంతింటి కళను నిజం చేయడం జరుగుతుందని చెప్పారు. ఇలా అన్ని విషయాలను మంచి చేస్తున్న జగనన్న మరొకసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చెందుతారని చెప్పారు. ఎలుక తోలు ఎప్పటికీ తెలుపు రాదన్న చందంగా చంద్రబాబు మాటలను నమ్మకూడదని సూచించారు. పొరపాటున చంద్రబాబును నమ్మితే ఏ పథకం కావాలన్నా జన్మభూమి కమిటీ సభ్యుల ఇంటికి పోవాల్సి ఉందని గుర్తు చేశారు. ఆరోగ్యవరం సమీపంలో మెడికల్ కళాశాలను మంజూరు చేశామని, పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కడప జిల్లా నుండి పైప్ లైన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు మదనపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి కుళాయి ద్వారా సరఫరా చేసేలా పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలోనే ధరలు పెరుగుతున్నాయని టిడిపి నాయకులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. దేశవ్యాప్తంగా ధరలు పెరుగుతున్నాయన్న విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు సొంత హెరిటేజ్ లో అన్ని వస్తువుల ధరలు మూడు రెట్లు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ లాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని, చంద్రబాబు లాగా ఓట్లు కోసం అబద్దాలు చెప్పడని చెప్పారు. ప్రతి ఒక్కరూ జగనన్నను కాపాడుకొని మళ్లీ ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే ఎం నవాజ్ భాషా,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి ప్రసంగించారు. అనంతరం ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి పాల్గొన్నారు.

వడదెబ్బ పట్ల జాగ్రతలు అవసరం

ఉరవకొండ, ఏప్రిల్ 1, మనం న్యూస్:వడదెబ్బ పట్ల జాగ్రతలు పాటించాలని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తెలిపారు. శనివారం రాకెట్ల ప్రాథమిక పాఠశాలలో హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు,సూచనలు తెలియజేశారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు బాగా పెరుగుతుండడంతో ఆరుబయట ఆడుకోవడం ఎండలో తిరగటం వల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, విద్యార్థులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో తిరగరాదని తెలిపారు. బయటకు వెళ్ళాల్సి ఉంటే కాలికి చెప్పులు ధరించి, నెత్తిన టోపి, రుమాలు ధరించి లేదా గొడుగు వేసుకొని వెళ్లాలని సూచించారు. పలుచటి నూలు దుస్తులు ధరించాలని, నల్లటి దుస్తులు ధరించారాదని తెలిపారు. ఎవరైనా ఎక్కువ సమయం నేరుగా ఎండలో పనిచేస్తే వడదెబ్బ సోకే ప్రమాదం ఉందని తలనొప్పి, తలతిరగడం అధిక జ్వరం నీరసం,నాలుక ఎండిపోవడం మగతగా ఉండడం స్పృహ కోల్పోవడం వడ దెబ్బ లక్షణాలని తెలిపారు. ఖిఖి ద్రావణం ,కొబ్బరి నీరు మజ్జిగ నీరు ఎక్కువగా తీసుకోవాలని, కూల్ డ్రింక్స్ మసాలా పదార్థాల జోలికి వెళ్లరాదని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, సీహెచ్ వో భగవాన్ దాస్, ఉపాధ్యాయులు గోపాల్ రజనీ కుమారి మొదలగువారు పాల్గొన్నారు.

బందార్లపల్లి రెవెన్యూ సదస్సులో ఇరవై రెండు వినతి పత్రాలు

పాకాల, ఏప్రిల్ 1,మనం న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామల చెరువు పంచాయతీ బందార్లపల్లిలో శనివారం తహశీల్దార్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బంధార్లపల్లిలో రెవెన్యూ సదస్సు నిర్వహించడంతో రైతుల నుంచి భూ సమస్యలు వచ్చాయి వాటిని పరిష్కారం కోసం 22 వినతి పత్రాలు అందజేశారని తెలిపారు.ఇందులో హేమంత్ కుమార్ రెడ్డి అనే రైతు పొలం సమస్యను స్థానిక తాసిల్దారు వెళ్లి పరిశీలించడం జరిగిందని తెలిపారు. వచ్చిన అర్జీల సమస్యల త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,వి.ఆర్.ఓలు,సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించడమే నేరమా

పాకాల, ఏప్రిల్ 1,మనం న్యూస్: ప్రశ్నించడమే ప్రధాని మోదీ దృష్టిలో నేరమా అని కాంగ్రెస్ పార్టీ చిత్తూరు పార్లమెంట్ నియోజక వర్గం కో ఆర్డినేటర్ కలికిరి నారాయణ స్వామి ప్రశ్నించారు. శనివారం పాకాల లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆకాశాన్ని అంటుతున్న గ్యాస్ సిలిండర్ ధరలపై, ప్రభుత్వ రంగ సంస్థలను 160 లక్షల కోట్లకు అమ్మేయడాన్ని,ప్రజాస్వామ్య యతంగా ఎన్నికైన వ్యవస్థలను అపహాస్యం పాలు చేయడాన్ని,ఆదానికి దేశ సంపదను దోచి పెట్టడాన్ని, చిన్నపిల్లలు త్రాగే పాల డబ్బాలపై సుంకం పెంచడాన్ని,జీడీపీ ని మంట గలపడం తదితర విషయాలను ప్రశ్నించి నందుకు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీని మోదీ త్రయం పదవీచ్యుతుణ్ణి చేయడాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని భవిష్యత్ లో బీజేపీ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉదయ్ కుమార్, సుబ్రమణ్యం, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నాయకులపై వైసీపీ శ్రేణుల దౌర్జన్యాలను ఖండించిన డాక్టర్ చంద్రప్ప

తిరుపతి, ఏప్రిల్ 1, మనం న్యూస్: తిరుపతి జిల్లా నాయుడుపేట నందు జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అమరావతిలో రైతుల దీక్షకు మద్దతు పలికి తిరిగి వస్తున్న సమయంలో జరిగిన బిజెపి నాయకులు సత్యకుమార్, ఆదినారాయణ రెడ్డి లపై వైసీపీ శ్రేణులు చేసిన దాడులను ఖండిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు,ఈ ర్యాలీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ గారు, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి గారు, రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను ప్రకాష్ రెడ్డి గారు సామంచి శ్రీనివాస్ గారు, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప గారు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తో వైసిపి నిరంకుశ పాలన పై నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరి పూలమాల వేసి అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి ప్రభుత్వ వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ఈ సందర్భంగా వైసిపి నాయకులు,బిజెపి నాయకుల పై చేస్తున్న దౌర్జన్యాలు హేయమైన చర్యగా అభివర్ణించారు, దాడులకు పాల్పడిన వారిని ప్రభుత్వం శిక్షించాలని డిమాండ్ చేశారు,ఇలాంటి దాడులు మరలా పునరావృతం అయితే వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

విద్యార్థులకు పరీక్షా పరికరాలు పంపిణీ

తిరుపతి, ఏప్రిల్ 1, మనం న్యూస్: పది పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు తిరుపతి రూరల్ ఎంపీపీ, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. పది పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మీ తల్లిదండ్రులతో పాటు చదువుతున్న పాఠశాలకు, మండలానికి, నియోజకవర్గానికి గొప్ప పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. శనివారం తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులను పరీక్ష కిట్లను మోహిత్ రెడ్డి పంపిణీ చేశారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో ఈ నెల 3వ తేదీ నుంచి పది పబ్లిక్ పరీక్షలు రాయనున్న క్రమంలో విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచనల మేరకు ప్యాడ్, జామెంటరీ బాక్స్, లాంగ్ స్కేల్, పెన్సిల్, రెండు పెన్నులు, రబ్బరు, మెండర్ తో కూడిన కిట్టును వితరణగా అందజేశారు. దాదాపు వంద పాఠశాలలో 2,500 మంది విద్యార్థులను పరీక్ష కిట్లు అందజేశారు. సాధారణంగా పబ్లిక్ పరీక్షలంటే ఒత్తిడి తో కూడుకున్నదని.. ఒత్తిడికి గురికాకుండా ఉండాలని మోహిత్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివిన విద్యార్థులు ప్రయత్నలోపం లేకుండా పరీక్ష రాయాలని సూచించారు. అప్పుడే ఫలితం దక్కుతుందని తెలియజేశారు. విద్యార్థులను విద్యా పరంగా మరింత ప్రోత్సహించేందుకు పబ్లిక్ పరీక్షల్లో నియోజకవర్గ స్థాయిలో ప్రథమంగా నిలిచిన విద్యార్థులకు ల్యాప్ టాప్ లను, మండల స్థాయిలో ట్యాప్ లను అందజేయనున్నట్లు ఇప్పటికే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రకటించారన్నారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్య పట్ల నిర్లక్ష్యం చేయరాదని విద్యార్థులకు హితవు పలికారు. జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ శేఖర్ పది పరీక్ష సామాగ్రిని అందించడంతో పాటు విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తనయుడు ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వైస్ ఎంపీపీ యశోద, తిరుచానూరు ఎంపీటీసీ నరేష్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశఖాధికారి శేఖర్ ,సర్పంచ్ రామచంద్రా రెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకుడు బొందు సుబ్రమణ్యం రెడ్డి, ఇతర పంచాయతీల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బిజినెస్ అధికారులు

బంగారుపాళ్యం, ఏప్రిల్ 1, మనం న్యూస్ : బంగారుపాలెం ఏప్రిల్ మండల పరిధిలో మార్చి 8 నుండి 19వరకు 2021 నుండి 2022 సంవత్సరం వరకు ఉపాధి హామీ క్రింద చేపట్టిన పనులను సామాజిక తనిఖీ బృందం వారు తనఖీ చేపట్టడం జరిగింది.ఇందులో ఇజిఎస్ క్రింద 1490 పనులు ఇందుకు అమౌంట్ 5,60,83074/రూ,పీఆర్ 140పనులకు అమౌంట్ 5,77,42036/రూ,సోషల్ పారెస్టు -7పనులకు 13,19,773/రూ పనులను తనిఖీ చేసి ఇందులో 1,48,500/రూపాయాలను సమాచార బోర్డు ఏర్పాటు చేయనందుకు తిరిగి చెల్లించాలి అని రికవరి కి ఆదేశించడం జరిగింది.6450/రూ సిబ్బందికి అపరాధం విధించడం అయినది.ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనులు ఎక్కువగా కల్పించి కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలని టార్గెట్ రెట్టింపు చేయాలని డ్వామా పిడి గంగాభవాని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి భాగ్యలక్ష్మి,క్లస్టర్ ఏపిడి వరప్రసాద్,ఎంపిపి అమరావతి, ఎంపిడిఓ హరిప్రసాద్ రెడ్డి,ఎస్ ఆర్ పి అచ్యుత్ రామ్,పీఆర్ ఏ ఇ గురువారెడ్డి,ఎపిఓ కిరణ్,ఇసి గణేష్,ఉపాధిహామీ సిబ్బంది,ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

దియా డాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో డ్యాన్స్ పోటీలు...

రామకుప్పం, ఏప్రిల్ 1, మనం న్యూస్: మానేంద్రం గ్రామపంచాయితీ చింతకుప్పం గ్రామంలో శనివారం 40 టీమ్ లతో డ్యాన్స్ పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో కర్ణాటక. బెంగళూరుకు చెందిన స్నాసర్ డాన్స్ స్టూడియో వారికి మొదటి బహుమతి 10116రూపాయాలతో పాటు 6అడుగుల కప్పు గెలుచుకున్నారు రెండవ బహుమతి బె టప్ప టీం వారు5116రూ పాయలు .మూడవ బహుమతి బైరెడ్డిపల్లి డ్యాన్స్ టీమ్ 3116రూ. నాల్గవ బహుమతి వి..కోట డ్యాన్స్ టీమ్ వారు 20116రూపాయలు 5వ బహుమతి శంకర్ డ్యాన్స్ టీమ్ 1516రూపాయలు గెలుచుకున్నారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన దియా డాన్స్ స్టూడియో యజమాన్యాయం. దినేష్ బాబు చింతకుప్పం యూత్ కళ్యాణ్ ఫౌండేషన్ కళ్యాణ్ కుప్పం మహేష్ మానేంద్రం గ్రామస్తులు స్థానిక పంచాయతీ సర్పంచ్ ఇ. సి ఉషా చంద్రమోహన్ రెడ్డి పాల్గొని గెలుపొందినవారికి బహుమతులు అందించారు

కడుపులో 10 కేజీల గడ్డ

కుప్పం, ఏప్రిల్ 1, మనం న్యూస్: రామకుప్పం మండలం సంబంధించి లక్ష్మమ్మ(56) హఠాత్తుగా ఆమె పొట్ట పెరగడం మొదలైంది. గర్భం కాదని తెలుసు. ఎందుకిలా జరుగుతోందో అనే ఆందోళనతో ఆస్పత్రుల చుట్టూ తిరిగింది. కడుపులో ఏదో చిన్న గడ్డ ఉందని చెప్పారు. ఆపరేషన్ చేసుకోవాలని చెప్పినా భయపడి చేసుకోలేదు. పెరిగి పెరిగి కడుపు బానలా మారిపోయింది. మోయలేనంత బరువు. అంత కడుపుతో నడవడం కూడా సాధ్యం కాలేదు. దీంతో రామకుప్పం మండలం కు చెందిన లక్ష్మమ్మ(56) బి ఆర్ డి మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఆస్పత్రికి వచ్చింది. పరీక్షించిన వైద్యులు నివ్వెరపోయారు. ఆ మహిళ కడుపులో ఉన్నది భారీ సైజు గడ్డ అని తేలింది. ఈ నెల 30న ఆస్పత్రికి వచ్చిన ఆమెకు అన్ని పరీక్షలూ చేశాక శుక్రవారం క్లిష్టమైన ఆపరేషన్కు పూనుకున్నారు. డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో శస్త్ర చికిత్స జరిగింది. గంట వ్యవధిలోనే ఆమె కడుపులోని 10 కిలోల గడ్డను బయటకు తీశారు. ఆమె పూర్తి ఆరోగ్యంగా ఉందని డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు తెలిపారు.

విద్యుత్ తీగలు తగిలి డ్రైవర్‌తో సహా కోడి గ్రుడ్లు టెంపో దగ్ధం

రామకుప్పం, ఏప్రిల్ 1, మనం న్యూస్ : రామకుప్పం మండలం కొంగనపల్లి గ్రామపంచాయితీలోని వెంకటాపురం గ్రామంలో శనివారం విద్యుత్ తీగలు తగిలి డ్రైవర్ తో పాటు టెంపో దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు మహారాస్ట్రా రిజిస్ట్రేషన్ గల కోడిగ్రుడ్లు టెంపో శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో వెంకటాపురం గ్రామంలోనికి వెళ్ళుతుండగా డ్రైవర్ వంగి యున్న విద్యుత్ లైనును గమనించకుండా వెళ్ళగా విద్యుత్ లైనుకి టెంపో ముందుభాగం తగిలి మంటలు చలరేగి డ్రైవర్ తో సహా టెంపో దగ్ధమై అందులోని డీసెల్ ట్యాంక్ పేలింది స్థానికులు రామకుప్పం పోలీసులకు సమాచారం అందించిగా ఎస్. ఐ బి. కృష్ణయ్య హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజెన్ని రప్పించి మంటలను అదుపు చేసి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

జిల్లాల జిమ్నాస్టిక్స్ పోటీలు



తిరుపతి ప్రెస్ క్లబ్, ఏప్రిల్ 1, మనం న్యూస్: తిరుపతి జిల్లా జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో పోటీలు. తిరుపతి జిల్లా జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతి చిత్తూరు అన్నమయ్య జిల్లాల జిమ్నాస్టిక్స్ పోటీలు ఈనెల అనగా 2, 4 తేదీలలో ఉదయం 9 గంటలకు ప్రారంభించబడునని తిరుపతి పట్టణ యూత్ హాస్టల్ వేదికగా,1) ఆర్టిస్టిక్ 2) రిథమిక్ 3) ఏరోబిక్ పోటీలు జరుగును చిత్తూరు తిరుపతి అన్నమయ్య జిల్లాలలోని ఏ క్రీడాకారులైన దీనిలో పాల్గొనవచ్చును ఈ పోటీలలో ప్రథమ స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం పొందిన క్రీడాకారులకు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు మరియు బహుమతి ప్రధానం చేయబడును ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు తదుపరి రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్ పోటీలలో పాల్గొనుటకు అర్హులని అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ,కార్యదర్శి శివప్రసాద్ గమనిక ఈ ఫోన్ నెంబర్ 9505873777 సంప్రదించవలసినదిగా

కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు జయ కేతనం

కుప్పం, ఏప్రిల్ 1, మనం న్యూస్: ఎస్వీ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ రెండవ సెమిస్టర్ ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మరొకమారు తమ ఖ్యాతిని నిలుపుకున్నారు బి ఎస్ సి(ఎంఎస్ సి యెస్) నందు ఎం రూపా 9.65, బీఎస్సీ (ఎం పి సి యెస్) ప్రియాంక9.55 బిఎస్సీ,(బి జడ్ సి)నందు యశ్వంతి9.17, బీకాం సీఏ నందు రనిష్క9.15, మరియు బీబీఏ నందు లావణ్య7.67, సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారని వారిని అభినందిస్తూ చైర్ పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు మ్యాక్స్ ,ఫిజిక్స్, స్టాటిస్టిక్స్ నందు9 మంది విద్యార్థులు 10కి 10 పాయింట్లు సాధించినందుకు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి మరియు అధ్యాపక బృందం అభినందించారు

రాష్ట్రంలో అన్ని రాజకీయ పక్షాల టార్గెట్ జగన్ ఒక్కడే

- ఒంటరిగా ఎదుర్కోలేక గ్రూపులు కడుతున్నాయి
- అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసినందుకే జగన్ పై కక్ష
- అవినీతి రహిత పాలన అందిస్తుంటే ఓర్చుకోలేక పోతున్నారు
- 98 శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడైనా ఉందా
- అధికారం కోసమే చంద్రబాబు అండ్ కో ఆరాటం ఆరాటం
- వచ్చే ఎన్నికల్లో వీరంతా ఏకమై వచ్చినా తమను అడ్డుకోలేరు
- వైస్సార్ ఆసరా వారోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

కూడేరు ఏప్రిల్ 1(మనం న్యూస్) ఏపీలో టీడీపీతో సహా అన్ని రాజకీయ పక్షాలు వారికి వంత పాడే ఈనాడు,ఆంధ్రజ్యోతి వంటి ఎల్లో మీడియాకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కడే టార్గెట్ అని ఎంతసేపు జగన్మోహన్ రెడ్డిని పదవి నుంచి దించి అర్జంటు గా చంద్రబాబు ను సీఎం చేయాలనే వారి తాపత్రయంమని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు.'వైఎస్సార్ ఆసరా' పథకం కింద మూడవ విడత ఆర్థిక సహాయాన్ని అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమం శనివారం ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండల కేంద్రంలో ఘనంగా మహిళా కార్యక్రమం జరిగింది.నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి,పార్టీ జోనల్ అధ్యక్షుడు వై.ప్రణయ్ రెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి,జెడ్పిటిసి అశ్విని, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న,వైస్ ఎంపిపిలు దేవా, సుబ్బమ్మ, అగ్రి ఆర్టైజరి బోర్డు చైర్మన్ నిర్మలమ్మ, జేసిఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, ప్రచార కార్యదర్శి బైరెడ్డి రామచంద్రారెడ్డి,మండల సమాఖ్య అధ్యక్షురాలు గంగమ్మ, ఎంపిడిఓ కమాల్ బాషా,ఐకేపీ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆనాడు పాదయాత్రలో రుణమాఫీ సొమ్మును నాలుగు విడతల్లో ఇస్తానని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని మాటనువరసగా మూడవ ఏడాది కూడా నిలబెట్టుకున్నాడని చెప్పారు.చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా పర్యటనల్లో చేస్తున్న ఆరోపణలు, విమర్శలు వింటుంటే ఆశ్చర్యంగా ఉంది.ఎంతసేపు జగన్మోహన్ రెడ్డిపై బురద చల్లటమే ముఖ్య ఉద్దేశ్యంగా సాగుతోందని విమర్శించారు.అన్ని వర్గాల ప్రజలకు జగన్ మంచి చేస్తుంటే వీరందరూ ఓర్చుకోలేకే ఇలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన అన్నారు.మేనిఫెస్టోలో చెప్పిన హామీలలో 90% హామీలను అమలు చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడైనా ఉందా అని ఆయన ప్రతిపక్షాలను ప్రశ్నించారు.ఎంతసేపు జగన్ దిగిపోవాలి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి అనేదే టీడీపీ అండ్ కో, ఎల్లో మీడియా తాపత్రయం అన్నారు. ఇతర పార్టీలు కూడా తమంతట తాము అధికారంలోకి రావాలని అనుకోవడం లేదని ఎంతసేపు చంద్రబాబును గద్దెనెక్కించాలని చూస్తున్నాయని ఎద్దేవాచేశారు. వీరందరూ కలిసి ఎన్ని దుష్ప్రచారాలు,ఆరోపణలు చేసినా జగన్మోహన్ రెడ్డిని అడ్డుకోలేరని చెప్పారు.అనంతరం మండలంలోని 723 సంఘాలు 7,146 మంది మహిళా సభ్యులకు 5 కోట్ల 77 లక్షల 72 వేల రూపాయల మెగా చెక్కును లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, సర్పంచులు, చిన్న రంగారెడ్డి, ఓబులేసు, మందా రామాంజనేయులు, చంద్రశేఖర్ యాదవ్, ధనుంజయ, కరుట్లపల్లి సర్పంచ్,హనుమంత రెడ్డి,ఎంపిటిసిలు, తోపుదుర్తి వెంకటలక్ష్మి దొడ్డి కళ్ళ రమేష్,ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు జెడ్పిటిసి భర్త హరీష్, రామదుర్గం కిష్టప్ప, తోపుదుర్తి రామాంజనేయులు, స్కూల్ కమిటీ చైర్మన్ రామదుర్గం ఓబుళపతి, కో ఆప్షన్ నెంబర్ సర్దార్ వలి, శంకర్ నాయక్, రమేష్ నాయక్,కాంతు, వేణు,ఎర్రి నాగప్ప, దేవరాజ్, గ్రామ వాలంటీర్లు కార్యకర్తలు, అన్ని గ్రామాల నుండి మహిళసంఘాల ప్రతినిధులు, సంఘాల మహిళలు పాల్గొన్నారు.

సీఎం సహాయధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కదిరి ఏప్రిల్1 మనం న్యూస్: కదిరి శాసనసభ్యుల కార్యాలయము నందు శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్ధారెడ్డి సీఎం సహాయ నిధి నుండి విడుదలైన రూ.6.21 లక్షల రూపాయల చెక్కులను శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలుపుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల నందు అత్యధికమైన వసతులతో కూడిన సౌకర్యాలు కల్పిస్తూ ప్రతి పేదవారికి కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకంలో జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత మరిన్ని వైద్య సేవలను ఆరోగ్యశ్రీ నందు పొందుపరిచి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని మరింత సులభతరం చేశారన్నారు. ఆరోగ్యశ్రీ నందు కవర్ కానటువంటి వైద్య సేవలు ప్రైవేట్ ఆసుపత్రి నందు వైద్యం చేయించుకున్న వారికి సీఎం సహాయ నిధి నుండి 9 మంది లబ్ధిదారులకు విడుదలైన రూ.6.21 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

జోడి లింగాల శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవ సందర్భంగా ఆలయ ప్రాంగణం పరిశీలన

కూడేరు మార్చి 1 (మనం న్యూస్) స్థానిక మండల కేంద్రం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీజూడలింగాల సంగమేశ్వర స్వామి రథోత్సవ సందర్భంగా దేవాలయం ఆవరణము అంతయు ఉరవకొండ సిఐ శేఖర్ బాబు ఆధ్వర్యంలో దేవాలయం ప్రాంగణమంతయు పరిశీలించడం జరిగినది అక్కడ ఉన్నటువంటి స్థలమును పరిశీలించి మూడు భాగాలుగా విభజించుకొని గట్టి ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవలెనని మూడు దిక్కుల నుండి వచ్చే ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తుకుని పార్కింగ్ స్థలమును బట్టి కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలు బండి ఎద్దులు ట్రాక్టర్లు ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని కూడేరు ఎస్సై సత్యనారాయణకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దేవాలయములకు వచ్చే భక్తులు భారీ లక్షల సంఖ్యలలో తరలివస్తారని తెలుసుకొని ప్రతి ఒక్క చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సీఐ శేఖర్, ఎస్ ఐ సత్యనారాయణ తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటేశులు, అశోక్, అయ్యాజ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు..

ఇద్దరు కూతుళ్లు చదువు తామే చదిస్తమన్న రిటైర్ ఆర్మీ అసోసియేషన్ అధ్యకులు, మాజీ డిప్యూటీ కలెక్టర్

కూడేరు ఏప్రిల్1 (మనం న్యూస్): మండల పరిధిలోని కలగట్ల గ్రామంలో అప్పుల బాధతో ఉరి వేసుకున్న సంజీవ కుటుంబం దిక్కు తోచని స్థితిలో పడింది ఒక దశలో చేతి కందిన కొడుకు వేసుకోవడంతో పెద్దన్న పూర్తిగా అసహనానికి గురయ్యాడు అప్పుల వారికి సమాధానం చెప్పలేక దిక్కుతోచని స్థితిలో కుటుంబం ఉంది ఇలాంటి కుటుంబానికి మనోధైర్యాన్నిస్తూ రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేశారు సంజీవ మరణించి పది రోజులు అయినా ఒక్క ప్రభుత్వ అధికారి కూడా ఏ విధంగా జరిగింది అని విచారణ కూడా రాకపోవడం బాధాకరమని రిటైర్డ్ ఆర్మీ అధ్యక్షుడు రంగారెడ్డి పేర్కొన్నారు సంజీవ భార్య శాంతమ్మ ఎనిమిది నెలల గర్భవతి మరో నెలలో తన ప్రతిరూపాన్ని తన భర్తకు చూపించాలని ఎదురుచూసిన భార్యకు విగత జీవిగా పడి ఉన్న భర్తను చూసి అసహనానికి గురైంది ఇలాంటి కుటుంబానికి మానవతా దృక్పథంలో ప్రతి ఒక్క రైతు కూడా తమకు తోచిన విధంగా సహాయం చేసి బ్రతుకు మీద భరోసాని కల్పిస్తారని ఆశిద్దాం ఒకవేళ మీరు కూడా ఆ కుటుంబానికి సహాయం చేయాలనుకుంటే అకౌంట్ పేరు - మీనుగా శాంతమ్మ ఐఱిఖిఇ ఖీూళ్ఛీ-టజ్ఞీ0014416, అకౌంట్ నెంబరు -20432629256 బ్రాంచ్ శాఖ -టజ్ఞీ కుడేరు

బై బై బాబు కాదు.. గుడ్ బై బాబు అని చెప్పాలి

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి..
- యల్లనూరులో పండగల వైయస్సార్ ఆసరా వారితోత్సవాలు

గార్లదిన్నె ఏప్రిల్ 1 మనం న్యూస్ 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పరిపాలించిన చంద్రబాబు హయాంలో మన శింగనమల నియోజకవర్గానికి ఏం చేశాడు? ఒక్క చెరువుకి చుక్క నీరైనా ఇచ్చాడా? అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రశ్నించారు. యల్లనూరు మండల కేంద్రంలో జరిగిన వైయస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా స్థిరపడేందుకు, ఆ ఇంటికి చేదోడు వాదోడుగా ఉండేందుకు జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలను మహిళలకే ఇస్తూ అభివృద్ధి పథంలో నడుస్తున్నాడని అన్నారు. నవరత్నాల్లో సుమారు 85 శాతం పథకాలు మహిళలకే అందుతున్నాయంటే జగనన్నకు మహిళల పట్ల ఎంతటి

ఆదరాభిమానాలు ఉన్నాయో మీరు అర్థం చేసుకోవచ్చని అన్నారు. మన మహిళల పట్ల ఇంతటి ప్రేమ వాత్సల్యాలు చూపిస్తున్న జగనన్నకు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని అన్నారు. అధికారం కోసం అవాకులు, చవాకులు పేలుతున్న ప్రతిపక్ష నేతల మాటలను, ఇంకా పాదయాత్ర చేసే వ్యక్తి ఇచ్చే అలవికాని హామీలు, అర్థం లేని మాటలు పట్టించుకోవద్దని అన్నారు. ఇకనుంచి బై బై బాబు కాదు గుడ్ బై బాబు అని చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, సింగిల్ విండో ప్రెసిడెంట్,ఎం పీటీసీలు, సర్పంచులు, మండల కన్వీనర్ , నాయకులు,కార్యకర్తలు,సచివాలయ కన్వీనర్లు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

కస్తూర్బా పేద విద్యార్థులకు ఒక్క వరం..

గార్లదిన్నె ఏప్రిల్ 1మనం న్యూస్: మండల కేంద్రంలోని ఉన్న కస్తూరిబా పాఠశాలలో ఆరవ తరగతి లో 40 సీట్లకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 40 సీట్లకు పి ఆర్ సి టీచర్ స్కూల్ ట్రైనింగ్ దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రిన్సిపల్ ఏ .నాగసత్య శనివారం ఒక ప్రకటనలో మనం న్యూస్ కి తెలిపారు. 7, 8 వ తరగతులకు కేవలం మిగిలిన సీట్లు కు మాత్రమే ప్రక్రియ ఉంటుందని ఆమె పేర్కొన్నారు.27.03.202320.4.2023 వరకు మాత్రమే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి అందుబాటులో ఉంటుందని అన్నారు.జ్ఞిఞ ఏపీ కేజీబీవీ, ఏపీసిఎఫ్ ఎస్. ఇన్ వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు . అనాధ బాలికలు, నిరుపేదలు, షెడ్యూల్ కులాలు, తెగులు వెనుకబడిన తరగతులు, తల్లి లేదా తండ్రిని కోల్పోయిన బాలికలు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని కేజీబీ ప్రిన్సిపల్ నాగ సత్య అన్నారు. ఈ సంద్భంగా ప్రిన్సిపల్ నాగసత్య మాట్లాడుతూ.. కస్తూరిబా బాలికల విద్యాలయాలు ఉన్నత లక్ష్యంతో ఏర్పాటైన కేజీబీవీలో వేలాదిమంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తుందన్నారు. గతంలో 6 నుంచి 10వ తరగతి వరకు ఉచితంగా విద్యను అందించేవారు. ప్రస్తుతం కేజీబీవీలో ఇంటర్ వరకు విద్యా అందిస్తున్న అన్నారు . విద్యతో పాటు కంప్యూటర్ ఆటలు కరాటే ,యోగ ,తదితరా అంశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇతర వివరాలకు గార్లదిన్నె కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ నాగ సత్యా నీ సంప్రదించాలని తెలిపారు.

భావితరాల కోసం కళారంగాన్ని కాపాడుకోవాలి

బళ్ళారి, ఏప్రిల్ 01, మనం ప్రతినిధి మన దేశ ప్రాచీన కళలు, సాంస్కృతిక రంగాలు భావి తరాల వారికి అందించేందుకు పదిలంగా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, చరిత్ర అకాడమీ జిల్లా అధ్యక్షుడు, సమాజ సేవకుడు, టి హెచ్ ఎం బసవరాజ్ స్వామి పేర్కొన్నారు. నగరంలోని రాఘవ కళామందిరంలో, ఆలా ప్ కళా సంఘం, ఏడవ వార్షిక వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించి ఆయన మాట్లాడారు. భారతదేశానికి, ఇక్కడి కళలకు సాంస్కృతిక రంగాలకుప్రపంచంలోనే గుర్తింపు ఉందన్నారు. ఇక్కడ పుట్టిన ఎంతోమంది కళాకారులు విశ్వవిఖ్యాత నటులుగా పేరుగాంచినట్టు ఆయన తెలిపారు. ఇంతటి ప్రతిభావంతమైన కళారంగాన్ని భావితరాల వారికి అందించేందుకు పదిలంగా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

సాంస్కృతిక రంగం నిలవాలంటే కళాకారుల ప్రోత్సాహం కూడా అవసరం అవుతుందన్నారు. కళాకారుల ప్రోత్సాహం కోసం ప్రదర్శనలతో పాటు వారిని గుర్తించి సన్మానించి ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా రంగస్థలం నటుల నును సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, చారిత్రాత్మక నాటకం కూడాప్రదర్శించారు. ఆలా ఫ్ కళా సంఘం, అధ్యక్షుడు, రమణప్ప బజంత్రీ, సంఘం పదాధికారులు, రాఘవ కళామందిరం కార్యదర్శి రమేష్ గౌడ పాటిల్, ప్రముఖ తోలుబొమ్మల కళాకారుడు, బెలగల్లు వీరన్న, కర్ణాటక క్రియాశీల ఉపాధ్యాయులు వేదిక జిల్లా అధ్యక్షుడు రవిచలగురికి లతోపాటు పలువురు కళాభిమానులు కళాకారులు రంగస్థలం నటులు పాల్గొన్నారు.

పట్టువస్త్రంపై లోకేష్ బొమ్మ బహుకరణకు సిద్ధం

ధర్మవరం. ఏప్రిల్ 01మనం న్యూస్ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత ఎన్.టి. ఆర్. మనవడు,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కుమారుడు నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన యువగళం పాదయాత్ర మొట్టమొదటిసారిగా ధర్మవరం విచ్చేస్తున్న సందర్భంగా పట్టణానికి చెందిన ఎర్రజోడు శ్రీనివాసులు కుమారులు ఎర్రజోడు లోకేష్, ఎర్రజోడు చంద్రశేఖర్ లు పట్టు వస్త్రంపై చేనేతల ఆదిదేవత చౌడేశ్వరి మాత కళా రూపాన్ని ముద్రించారు. అంతేకాక యువనేత నారా లోకేష్ చిత్రాన్ని కళా నైపుణ్యంతో తీర్చిదిద్ది చిరు జ్ఞాపికగా యువగళం పాదయాత్రలో లోకేష్ కు అందజేయడానికి సిద్ధం చేశారు.ఆదివారం నారా లోకేష్ పట్టణంలోని నేసేపేట, తేరు బజారు, కె. పి. టి. వీధులలో పాదయాత్ర చేయనుండడంతో ఆయనకు ఈ పట్టువస్త్రాలను వారు బహుకరించనున్నారు.

36 గంటల చేనేత దీక్షను జయప్రదం చేయండి



ధర్మవరం. ఏప్రిల్ 01 మనం న్యూస్ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుండి ధర్మవరంలో 36 గంటలపాటు చేనేత దీక్ష చేయనున్నట్లు చేనేత కార్మిక సంఘం తాలుకా కార్యదర్శి వెంకటనారాయణ తెలిపారు. శనివారం అయన స్థానిక నేతన్న విగ్రహం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాము చేపట్టబోవు చేనేత దీక్షకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి చేనేత సంఘాల నాయకులు తమకు ఫోన్లు చేసి చేనేత దీక్షకు సంఘీ భావం తెలుపుతున్నారన్నారు. ఈ చేనెత దీక్షకు రాష్ట్ర చేనేత సంఘం ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేస్వర్ రావు తోపాటు జాతియ వీవర్స్ ఫెడరేషన్ నుండి పలువురు ప్రతినిధులు హాజరు కానున్నారన్నారు. కనుక జరుగబోవు దీక్షకు చేనేత కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం 8 గంటలకు కదిరి గేటు వద్ద గల నేతన్న విగ్రహానికి పూలమాల వేసి అక్కడనుండి ర్యాలీగా వచ్చి తహసీల్దార్ కార్యాలయం వద్ద దీక్షా శిబిరానికి చేరుకొని దీక్ష ప్రారంభించడం జరుగుతుందన్నారు.విలేకర్ల సమావేశంలో చేనేత నాయకులు కేశవ, నాగరాజు, సురేష్,మల్లికార్జున, మద్దిలేటి, తతరులు పాల్గొన్నారు.

హ్యాపీ ఏప్రిల్ ఫూల్స్ డే అంటూ..

-కేసీఆర్‌పై బండి సంజయ్ సెటైర్లు

-నిరుద్యోగ భృతి కింద రూ.3,016 అకౌంట్‌లో పడ్డాయంటూ ఎద్దేవా

-సంజయ్ మాదిరే కామెంట్లు పెడుతున్న నెటిజన్లు

రూ.3,016 భృతి ఇస్తాం- సీఎం కేసీఆర్. మీరు దీనిని నమ్మితే ఏప్రిల్ ఫూల్స్ డే శుభాకాంక్షలు'' అని క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. బండి సంజయ్ మాదిరే నెటిజన్లు కూడా కామెంట్లు పెడుతున్నారు. 'హుసేన్ సాగర్‌లోకి కొబ్బరినీళ్లు' 'సిగ్నల్ ఫ్రీ సిటీ', 'ప్రతి మండలంలో 30 బెడ్ల ఆసుపత్రులు' అంటూ గతంలో కేసీఆర్ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ఏప్రిల్ ఫూల్స్ డే శుభాకాంక్షలు చెప్తున్నారు. ఇదే సమయంలో బీజేపీని ఎగతాళి చేస్తూ ఓ యూజర్ కామెంట్ పెట్టాడు.

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): మాటల యుద్ధం కొనసాగుతోంది. బీజేపీని టార్గెట్ చేస్తూ కేటీఆర్, కేసీఆర్ ఫ్యామిలీ లక్ష్యంగా బండి సంజయ్ ట్విట్టర్‌లో విరుచుకుపడుతుంటారు. తాజాగా బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ను ఎద్దేవా చేస్తూ బండి సంజయ్ ట్వీట్ చేశారు.మళ్లీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు రూ.3,016 నిరుద్యోగ భృతిని ప్రతి నెల ఇస్తామని గత ఎన్నికల మేనిఫెస్టోలో కేసీఆర్ ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ బండి సంజయ్ ట్వీట్ చేశారు. ''ఓ నిరుద్యోగి ఫోన్‌కు వచ్చిన మెసేజ్'' అని రాసి ఉన్న ఓ ఫొటోను షేర్ చేశారు. అందులో ''మీ అకౌంట్ లో రూ.3,016 పడ్డాయి'' అనే మెసేజ్ ఉంది. కింద కేసీఆర్ నవ్వుతున్న ఫొటోను పెట్టారు. ''నిరుద్యోగ యువతకు ''నాకైతే రూ.15 లక్షలు పంపాడు మోదీ తాత. నీకు వచ్చాయా బంటి అన్న'' అంటూ ఓ ఫేక్ మెసేజ్ తో కౌంటర్ ఇచ్చాడు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీఆర్ఎస్(ప్రస్తుతం బీఆర్ఎస్) రెండోసారి అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి పథకం హామీని కేసీఆర్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,016 అందించడమే ఈ పథకం లక్ష్యం. నిరుద్యోగ భృతి పథకంతో సహా కేసీఆర్ వాగ్దానాలను బీజేపీ నిరంతరం లక్ష్యంగా చేసుకోవడం రాబోయే ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు పొందాలనే వ్యూహంలో భాగమేనని తెలుస్తోంది. తెలంగాణలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుపొందేందుకు బీజేపీ ఏ అవకాశాన్ని వదలడం లేదు. 2018లో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాలకు గాను 88 స్థానాల్లో టీఆర్ఎస్ విజయం సాధించగా, కాంగ్రెస్ కేవలం 19 సీట్లతో సరిపెట్టుకోగా, బీజేపీ ఒక్క సీటును మాత్రమే గెలుచుకోగలిగింది. అనంతరం జరిగిన దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో మాత్రం బీజేపీ విజయం సాధించింది. దీంతో అసెంబ్లీ బీజేపీ బలం మూడుకు పెరిగింది.

14 మంది ప్రధానులు మారినా..

-దేశ ప్రజల తలరాత మారలేదు

-రైతుల పోరాటం న్యాయబద్ధమైనది

-మన దగ్గర సత్తా ఉంటే అసంభవం అంటూ ఏమీ ఉండదు

-చిత్తశుద్ధితో పనిచేస్తే తప్పకుండా గెలుస్తాం

-రైతు సంఘటిత శక్తిని ఏకం చేద్దాం

-ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): స్వాతంత్రం వచ్చిన తర్వాత 14 మంది ప్రధానులు మారారని, అయినా దేశ ప్రజల తలరాత మారలేదని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. దేశంలో రైతు సంఘటిత శక్తిని ఏకం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈరోజు మహారాష్ట్ర షెట్కారీ సంఘటన్ రైతు నేత శరద్ జోషి ప్రణీత్ సహా పలువురు రైతు నేతలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన తర్వాత ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రైతుల పోరాటం న్యాయబద్ధమైనదని, తలచుకుంటే సాధ్యం కానిదంటూ ఏమీ ఉండదని చెప్పారు. చిత్తశుద్ధితో పని చేస్తే.. తప్పకుండా గెలిచి తీరుతామని అన్నారు. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో తానెన్నో ఆటుపోట్లను ఎదుర్కున్నానని, తెలంగాణలో ఏం చేశామో మీరందరూ ఒకసారి చూడండని, కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించండి అని రైతు నేతల్ని సూచించారు.దేశ రాజధాని ఢిల్లీలో రైతులు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు పోరాడారని.. ఆ సమయంలో రైతులను ఉగ్రవాదులని, ఖలీ స్తానీలని, వేర్పాటవాదులని విమర్శించారని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. అయితే.. రైతులు వెనకడుగు వేయకుండా తమ పోరాటాన్ని కొనసాగిం చడంతో, ప్రధాని మోడీ దిగివచ్చిన క్షమాపణ చెప్పారని, ఆ చట్టాలని ఉపసంహరించుకున్నారని తెలిపారు. 750 మంది రైతులు చనిపోతే.. ప్రధాని కనీసం స్పందించలేదని మండిపడ్డారు. మన దేశంలో దేనికి కొదవ లేదని.. అయినప్పటికీ రైతులు,ప్రజలు తీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు రైతులు, చేనేతలు ఆర్థిక సమస్యల కారణంగా ఆత్మహత్యలు చేసుకునేవారని.. రైతుల గోస చూసి తన కన్నీళ్లు ఆగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తెలంగాణ వచ్చిన తర్వాత వ్యవ సాయాన్ని సుస్థిరం చేశామని, దాంతో రైతుల ఆత్మహత్యలు చాలావరకు తగ్గాయని పేర్కొన్నారు. దేశంలో 94 లక్షల ఎకరాల్లో వరి పండితే.. అందులో 56 లక్షలఎకరాలవరి రాష్ట్రంలోనే పండుతుందని సీఎం కేసీఆర్ తెలియజేశారు.

బీఆర్ఎస్‌లో చేరిన మహారాష్ట్ర రైతు సంఘాల నేతలు..

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో మహారాష్ట్ర షెట్కారీ సంఘటన్ రైతు నేత శరద్ జోషి ప్రణీత్‌తో పాటు పలువురు రైతు నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందరభంగా వారందరికీ సీఎం కేసీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కిసాన్ సమితి జాతీయ అధ్యక్షుడు గుర్నామ్ సింగ్ చడునీ, మహారాష్ట్ర కిసాన్ సమితి అధ్యక్షుడు మానిక్ కదం, మంత్రులు సత్యవతి రాథోడ్, హరీశ్‌రావు, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డితో పాటు పలవురు నేతలు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రకు చెందిన మహారాష్ట్ర షెట్కారీ సంఘటన్ ప్రతినిధులు, పలువురు నేతలు, ఆయన మద్దతుదారులు హైదరాబాద్‌కు చేరుకున్నారు.భారీకాన్వాయ్‌తోశరద్ జోషి ప్రణీత్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు.

గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌కు మరో వినూత్న అవార్డు

-రాజ్యసభ సభ్యులు సంతోష్‌కు అరుదైన గౌరవం

-ఆయన కృషి అమోఘం

-గ్రీన్ రిబ్బన్ చాంపియన్‌గా గుర్తించిన నెట్‌వర్క్ 18 మీడియా

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌తో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు అందుకున్నారు టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్. అయితే.. పర్యావరణ రక్షణకు పాటుపడినం దుకు అవార్డు అందించిన ప్రముఖ మీడియా సంస్థ నెట్ వర్క్ 18 గ్రూప్ పచ్చని పర్యావరణం కోసం అలుపెరగని కృషి చేస్తూ, దేశ వ్యాప్తంగా పచ్చదనం పెంపుపై అవగాహన కల్పిస్తున్న గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మరో అవార్డును సొంతం చేసుకుంది. గ్రీన్ ఛాలెంజ్ ఆద్యులు, రాజ్యసభ ఎం.పీ జోగినపల్లి సంతోష్ కుమార్‌ను గ్రీన్ రిబ్బన్ ఛాంపియన్‌గా గుర్తిస్తూ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ నెట్ వర్క్ 18 గ్రూప్ అవార్డును అందించింది. గతవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అనివార్య కారణాల వల్ల ఎం.పీ హాజరు కాలేక పోయారు. దీంతో ఇవాళ నెట్ వర్క్ 18 గ్రూప్ ప్రతినిధి ఎం.పీ సంతోష్ కుమార్ ను హైదరాబాద్ లో కలిసి అవార్డును అందించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, సామాజిక స్పృహ, అన్ని వర్గాల ప్రాతినిధ్యానికి కృషి, దేశ వ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను గ్రీన్ అంబాసిడర్లుగా ప్రమోట్ చేస్తున్నందుకు సంతోష్ కుమార్ గ్రీన్ రిబ్బన్ ఛాంపియన్ గా ఎంపికైనట్లు నెట్ వర్క్ 18 గ్రూప్ తెలిపింది. పర్యావరణ మార్పుల వల్ల మానవాళికి పొంచిఉన్న పెను ముప్పుపై అవగాహన కల్పించేం దుకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చేస్తున్న కృషి అమోఘమని సంస్థ ప్రతినిధులు అన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్లో చురుగ్గా వ్యవహరిస్తున్న టీఆర్ఎస్ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్కు ప్రతిష్టాత్మక వృక్ష మిత్ర సమ్మాన్ ఏప్రిల్ 2, 2022 అవార్డు లభించిన విషయం తెలిసిందే. కానీ అనివార్య కారణాల వల్ల అతనికి అవార్డు రాలేదు. ఆయన తరపున గ్రీన్ ఇండియా ఛాలెంజ్కు చెందిన రాఘవ, మార్డి కరుణాకర్ రెడ్డి ఐక్యరాజ్యసమితి పర్యావరణ విభాగం మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎరిక్ సోలిమ్ మరియు ట్రీమ్యాన్ ఆఫ్ ఇండియా విష్ణు లాంబా చేతుల మీదుగా వృక్షమిత్ర అవార్డును అందుకున్నారు. ఈ సందర్భ ంగా ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ అవార్డుకు ఎంపిక చేసినందుకు జ్యూరీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ బిడ్డలందరికీ దక్కుతు ందని అన్నారు. అలాగే రేపటి సమాజం కోసం గ్రీన్ ఇండియా ఛాలెంజ్లో భాగంగావిదేశాల్లోమొక్కలు నాటిన తన మొక్కల ప్రేమికులందరికీ తెలిపారు.

దమ్ముంటే చర్చకు రండి..

కాంగ్రెస్, బీజేపీలకు కేటీఆర్ సవాల్



హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): కాంగ్రెస్, బీజేపీలను మంత్రి కేటీఆర్ మరోసారి టార్గెట్ చేశారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాలతో పోల్చాలని ప్రతిపక్ష పార్టీలకు కేటీఆర్ సవాల్ విసిరారు. పంచాయత్ రాజ్ శాఖ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం మెరుగ్గా పనిచేస్తోంద న్నారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధిలో మాత్రం కేంద్ర ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తెలంగాణలో వరి ఆరబెట్టే ప్లాట్ఫారమ్ల నిర్మాణానికి కేంద్రం అనుమతి ఇవ్వలేదని, అదే గుజరాత్లో రూ.192 కోట్లతో చేపల కోసం అనుమతించిందని కేటీఆర్ గుర్తు చేశారు.కేంద్రం 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లను కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. బిల్లులు క్లియర్ చేయలేదని రాజకీయ మైలేజ్ కోసం బిజెపి నాయకులు సోషల్ మీడియాలో ఈ అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమ యంలో రాష్ట్రం రూ. లక్ష కోట్ల నష్టాన్ని చవిచూ సినా, తెలంగాణ ప్రగతి సమతుల్యంగా ఉంది అని కేటీఆర్ అన్నారు. దీనికి తోడు దేశంలోని 13 రాష్ట్రాల్లో తెలంగాణలో అవినీతి తక్కువగా ఉందని సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ సర్వేలో తేలిందని కేటీఆర్ చెప్పారు. అయితే ఇన్ని సాధించినా తెలంగాణపై ఆర్థిక ఆంక్షలు విధిస్తూనే ఉన్నారు. రాష్ట్రానికి రూ.30,000 కోట్ల రుణం తీసుకునే సామర్థ్యం కావాలంటే వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల బిగింపు సహా విద్యుత్ సంస్కరణలను అమలు చేయాలని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం పట్టుబట్టిందని ధ్వజమెత్తారు. అయితే, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశాస్త్రీయ నిర్ణయాన్ని వ్యతిరేకించారని చెప్పారు. వ్యాపార నిర్వహణ చట్టం కింద రుణాలపై కేంద్రం కూడా ఆంక్షలు విధిస్తూనే ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా పొందిన రుణాలను కూడా ఎఫ్ఆర్బీఎం చట్టం కింద చేర్చి, రాష్ట్రానికి రూ. 20,000 కోట్ల కోత విధించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్‌లో రాష్ట్రానికి 27 అవార్డులు వచ్చాయని చెప్పారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలను ప్రశంసించిన కేటీఆర్.. గ్రీన్ కవర్లో 7.7 శాతం వృద్ధితో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ ప్రత్యేకత ఉందన్నారు. ఏడేళ్లలో జిల్లా పరిషత్లకు ఏడు, మండల పరిషత్లకు 16, గ్రామ పంచాయతీలకు 56 సహా 79 జాతీయ పంచాయతీ అవార్డులను తెలం గాణ కైవసం చేసుకుంది అని కేటీఆర్ అన్నారు. ఈ-పంచాయతీ సేవలను సమర్థవంతంగా అం దజేసేందుకు తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకుకంప్యూటర్లు,ప్రింటర్లు, స్కానర్లు సరఫరా చేయనున్నట్లు అవార్డు ప్రదానోత్స వంలో పాల్గొన్న కేటీఆర్ ప్రకటించారు.

రికార్డు స్థాయిలో జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను వసూళ్లు

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): రికార్డు స్థాయిలో జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను వసూళ్లు అయింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 2000 కోట్ల నిర్దేశిత లక్ష్యం పెట్టుకున్న జీహెచ్ఎంసీ.. మార్చి 31వ తేదీ రాత్రి 11 గంటల సమయానికి రూ.1,681.72 కోట్ల ఆస్తి పన్ను వసూళ్లు అయినట్లు అధికారులు తెలిపారు. అత్యధికంగా ఖైరతాబాద్ జోన్‌లో రూ. 435.57 కోట్లు వసూళ్లు కాగా, అత్యల్పంగా చార్మినార్ జోన్‌లో రూ. 122.86 కోట్లు వసూళ్లైంది. శేరిలింగంపల్లి జోన్‌లో రూ. 348.60 కోట్లు, ఎల్బీ నగర్ జోన్‌లో రూ. 259.06 కోట్లు, కూకట్‌పల్లి జోన్‌లో రూ. 282.18 కోట్లు, సికింద్రాబాద్ జోన్‌లో రూ. 233.44 కోట్ల ఆస్తి పన్ను వసూళ్లైంది.

హజ్‌కు 3690 మంది యాత్రికులు ఎంపిక

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): దేశ వ్యాప్తంగా ఉన్న యాత్రికు లను ఎంపిక చేసేందుకు హజ్ కమిటీ న్యూఢిల్లీలో డ్రాను నిర్వహించింది. తెల ంగాణ రిజర్వ్డ్ కేటగిరీలకు చెందిన 3,690 మంది యాత్రికులు, జనరల్ కేటగిరీతో సహా శుక్రవారం లాట్ డ్రా ద్వారా ఎంపికయ్యారు. హజ్ 2023 కోసం రాష్ట్రానికి 3,743 మంది యాత్రికుల కోటా కేటాయించబడింది. తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ సలీమ్ తెలిపిన వివరాల ప్రకారం, తెలంగాణ నుంచి 8659 దరఖాస్తులు రాగా, 8104 మంది యాత్రికులను లాట్ డ్రాలో చేర్చారు. 70 ఏళ్ల రిజర్వ్డ్ కేటగిరీలో, 479 మంది, మహర్మ్ లేని 76 మంది మహిళలు లాట్లు తీసుకోకుండానే ఎంపికయ్యారు. ఈ సంవత్సరం 4,314 మంది భారతీ య మహిళలు 'మెహ్రం (పురుష సహచరుడు)' లేకుండా హజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇది 2018లో తీర్థయాత్రలో మహిళలతో పాటు మగ సహచరుడిని బలవంతం చేయకుండా చేసిన సంస్కరణ తర్వాత అతిపెద్దది అని అధికారులు తెలిపారు.రాష్ట్రంలోని ముస్లిం జనాభాను బట్టి హజ్ కోటా కేటాయిస్తారు. హైదరాబాద్ నుంచి 852 మంది యాత్రికులను ఎంపిక చేశారు. 70 ఏళ్ల పైబడిన వారిలో 278 మంది యాత్రికులు, 47 మంది మహర్మ్ లేని మహిళలు ఉన్నారు. లాట్ల డ్రా ద్వారా జనరల్ కేటగిరీ నుంచి 527 మంది యాత్రికులను ఎంపిక చేశారు. ఇతర జిల్లాల నుంచి ఎంపికైన యాత్రికుల్లో ఆదిలాబాద్ 110, కోటగూడెం 26, హన్మకొండ 88, జగిత్యాలలో 72, జనగాం 20, భూపాలపల్లి 6, గద్వాల్ 135, కామారెడ్డి 87, కరీంనగర్ 105, ఆసిఫాబాద్ 48, మహబూబ్ నగర్ 46, మంచాబాద్ 46,137 283, నాగర్ కర్నూల్ 20, నల్గొండ 135, నారాయణపేట 47, నిర్మల్ 138, నిజామాబాద్ 394, పెద్దపల్లి 57, రంగారెడ్డి 373, సంగారెడ్డి 238, సిద్దిపేట 61, సూర్యాపేట 33, వికారాబాద్ 67, వనపర్తి 410, వనపర్తి 410 మంది ఎంపికయ్యారు. ములుగు, సిరిసిల్లలో దరఖాస్తులు రాకపోవడంతో ఒక్క యా త్రికుడు కూడా ఎంపిక కాలేదు. మొదటగా, మైనారిటీ వ్యవహారాల మంత్రి త్వ శాఖ హజ్ యాత్రికుల ఆరోగ్యం కోసం విమానాశ్రయాలలో హెల్త్ డెస్కు, ప్రభుత్వ వైద్యులచేమెడికల్ స్క్రీనింగ్తోసమగ్ర ఏర్పాట్లు చేసింది. యాత్రికులకు నాణ్యమైన ఆరోగ్య సహాయాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మక్కాను యాత్రికుల కోసం సమగ్ర ఆరోగ్య ఏర్పాట్ల కోసం ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతో సహకరిస్తోంది.

కేసీఆర్ కుటుంబ కలలు కల్లలుగానే మిగిలిపోతాయ్

ఎన్ని కుయుక్తులు పన్నినా ఓటమి తప్పదు

బీజేపీ ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ మూఢ విశ్వాసాల నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేదని బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ధ్వజమెత్తారు. శ్రీరామనవమికి రాముడికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు ఇవ్వలేని సీఎం ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ మాత్రమేనని ఆయన విమర్శించారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెట్రోల్, డీజిల్ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ.20కి పైగా పన్ను తగ్గిస్తే.. తెలంగాణలో కనీసం రూ.5 తగ్గించడానికి కేసీఆర్ సర్కార్‌కు మనసు రావట్లేదని విమర్శించారు. ఎన్నికలు వస్తేనే దళితులపై కేసీఆర్, కేటీఆర్‌కు ప్రేమ పుట్టుకొస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. ఊసరవెల్లి రంగు మార్చినట్లు కేసీఆర్ తెరాస నుంచి భారాసగా మార్చారని.. ఎన్ని కుయుక్తులు పన్నినా ఆ పార్టీకి ఓటమి తప్పదని లక్ష్మణ్ అన్నారు. ఎన్నికల ఏడాది కాబట్టే రైతుల మీద ఎనలేని ప్రేమ కనబరుస్తున్నారని ఆయన విమర్శించారు. కేసీఆర్ కుటుంబ కలలు కల్లలుగానే మిగిలిపోతాయన్నారు. ప్రధాని మోదీ ఈ నెల 8న రూ.20,000 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు తెలంగాణలో శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. ఇవాళ ప్రపంచ దేశాలు సైతం సమస్యల పరిష్కారం కోసం మోదీ, భారత్ వైపు చూస్తున్నాయని లక్ష్మణ్ తెలిపారు.

నిరుద్యోగ అంశంపై కలిసికట్టుగా పోరాడదాం..

ప్రగతి భవన్ మార్చ్‌కు పిలుపునిద్దాం

బండి సంజయ్, రేవంత్ రెడ్డికి షర్మిల ఫోన్



హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిల కు వైటీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫోన్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ అంశంపై కలిసి పోరాడ దామని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఇందుకోసం ఉమ్మడి కార్యాచరణ సిద్ధం చేద్దామని.. ప్రగతి భవన్‌కు మార్చ్ పిలుపునిద్దామని సూచించారు. 'కేసీఆర్ మెడలు వంచాలి అంటే ప్రతిపక్షాలు ఏకం కావాలి. కలిసి పోరాటం చేయకపోతే ప్రతిపక్షాలను తెలంగాణలో బతకనివ్వరు' అని షర్మిల అన్నారు. ఉమ్మడిగా పోరాటం చేసేందుకు షర్మిలకు బండి సంజయ్ మద్దతు తెలిపి.. త్వరలో సమావేశం అవుదామని చెప్పారు. నిరుద్యోగుల విషయంలో ఉమ్మడి పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని ప్రకటించారు. దీనిపై రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. ప్రతిపక్షాలు కలిసి పోరాటం చేయాల్సిన సమయం ఏర్పడిందన్నారు. పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

ఏప్రిల్ 8, 9న ఎస్ఐ, ఏఎస్ఐ తుది రాతపరీక్షలు



హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల భర్తీకి నియామక ప్రక్రియ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఎస్ఐ, ఏఎస్ఐ ఉద్యోగాలకు సంబంధించిన తుది రాతపరీక్షల తేదీలను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు ఖరారు చేసింది. ఏప్రిల్ 8, 9వ తేదీల్లో ఈ రాతపరీక్షలను నిర్వహించాలని నిర్ణయించింది. ఎస్సీటీ ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టులకు 8వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అర్థమెటిక్, మెంటల్ ఎబిలిటీ, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు ఇంగ్లీష్ లాంగ్వేజ్ పేపర్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఎస్సీటీ ఎస్ఐ(సివిల్) పోస్టులకు 9వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జనరల్ స్టడీస్, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు తెలుగు, ఉర్దూ లాంగ్వేజ్ పేపర్ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను ఏప్రిల్ 3వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 6వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు సంబంధిత వెబ్సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

టికెట్ చార్జీలు పెంచిన టీఎస్ఆర్టీసీ

టోల్ ట్యాక్స్ పెరగడంతో చార్జీలు పెంచక తప్పట్లేదని వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): నిత్యావసరాల ధరలతోనే ఇబ్బంది పడుతున్న సామాన్యుడి నెత్తిపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) మరో పిడుగు వేసింది. బస్సు చార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. టోల్ గేట్ ఫీజులు పెరగడంతో బస్ చార్జీలు పెంచక తప్పడంలేదని వివరణ ఇచ్చింది. అయితే, చార్జీల పెంపుపై ముందస్తుగా ఎలాంటి ప్రకటన లేకుండా, వాట్సాప్ ద్వారా సంస్థ ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేయడంపై ప్రయాణికులు మండిప డుతున్నారు.బస్ భవన్ తాజా నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా బస్సుల్లో టికెట్ ధరలు పెరిగాయి. ఒక్కో టోల్‌తో రూ. 5 నుంచి రూ.10 వరకు టికెట్ చార్జీపై ఆర్టీసీ అదనంగా వసూలు చేస్తోంది. శనివారం ఉదయం నుంచే పెంచిన ధరల ప్రకారం టికెట్ చార్జీలను కండక్టర్లు వసూలు చేస్తున్నారు. ఇదేంటని నిలదీసిన ప్రయాణికులకు బస్ భవన్ నుంచివాట్సాప్ ద్వారా ఆదేశాలు వచ్చాయని కండక్టర్లు జవాబిస్తున్నారు.

జూన్ 1 నుంచి ఇంటర్ విద్యా సంవత్సరం ప్రారంభం..

అకడమిక్ క్యాలెండర్ విడుదల

Telangana State Board of Intermediate Education

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): 2023-24 విద్యా సంవత్సరానికి గానూ తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు అకడమిక్ క్యాలెండ ర్‌ను విడుదల చేసింది.జూన్ 1నుంచిఇంటర్ ఫస్టియర్,సెకండియర్ విద్యార్థులకు తరగతులు ప్రారంభమ వుతాయని తెలిపింది. అక్టోబర్ 19 నుంచి 25వ తేదీ వరకు దసరా సెలవులను ప్రకటించింది. 26వ తేదీన తిరిగి కాలేజీలు తెరుచుకోనున్నాయి. నవంబర్ 20 నుంచి 25వ తేదీ వరకు హాఫ్ ఇయర్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. 2024, జనవరి 13 నుంచి 16వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. 17వ తేదీన ఇంటర్ కళాశాలల తరగ తులు ప్రారంభం కానున్నాయి. జనవరి 22 నుంచి 29 వరకు ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి రెండో వారంలో ప్రాక్టికల్స్, మార్చి వార్షిక పరీక్షలను నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది.

విద్యుత్ హై టెన్షన్ తీగల పట్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలి

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, ఏప్రిల్ 1 (మనం బ్యూరో) : విద్యుత్ హై టెన్షన్ తీగల పట్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో అన్నారు. ట్రాన్స్ కో ద్వారా 132కెవి ఖమ్మం నుండి ఆర్టీఎస్ఎస్ (సీతారాంపట్నం) వరకు ఖమ్మం, కూసుమంచి లకు విద్యుత్ పంపిణీ నిమిత్తం హై టెన్షన్ లైన్ 1976 లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. భారత విద్యుత్ చట్టం 1956 లోని 80వ రూల్ ప్రకారం హై టెన్షన్ లైన్లకు కనీస క్లియరెన్స్ పాటించాలని సంబంధిత ప్రాంతాల ప్రజలకు కలెక్టర్ సూచించారు. కారిడార్ కు 132కెవి హై టెన్షన్ లైన్ కు టవర్ మధ్య నుండి ఇరువైపులా13.5 మీటర్ల కనీస క్లియరెన్స్ పాటించాలని, అదేవిధంగా హారిజంటల్ కనీస క్లియరెన్స్ గా 2.9 మీటర్లు, వర్టికల్ కనీస క్లియరెన్స్ గా 4.6 మీటర్లు పాటించాలని ఆయన తెలిపారు. కనీస క్లియరెన్స్ ఖచ్చితంగా పాటించాలని, ఎటువంటి నిర్మాణాలు, కార్యకలాపాలు చేపట్టకూడదని, ప్రమాదాలు జరగకుండా, ఆస్తి ప్రాణ నష్టం వాటిల్లకుండా, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అవార్డు దక్కించుకున్న గౌతంపూర్ పంచాయతీని

అభినందించిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) : నేషనల్ పంచాయతీ అవార్డ్స్ 2021- 22 సంవత్సరానికి హెల్దీ పంచాయతీ విభాగంలో రాష్ట్రస్థాయిలో గౌతాపూర్ గ్రామపంచాయతీ ద్వితీయ బహు మతి సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. అవార్డు అందుకున్న సందర్భంగా శనివారం ఎంపిడిఓ రమేష్, ఎంపిఓ సత్యనారాయణ, సర్పంచ్ పోడియం సుజాత, జక్కంపూడి షర్మిల ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతులు మీదుగా సర్టిఫికేట్, షీల్ అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ మార్చి 31న హైదరాబాద్ లోని పిజెటిఐఎస్ఎయు ఆడిటోరియం,రాజేందర్‌నగర్‌నందు నేషనల్ పంచాయతీ అవార్డ్స్ తీసుకోవడం జరిగిందని చెప్పారు. షీల్ ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నుండి స్వీకరించబడినట్లు చెప్పారు. ఇంకా ముందు ముందు ఎన్నో రకాల అవార్డులు సాధించాలని, గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు మంచి మంచి పనులు చేస్తూ ముందుకు వెళ్లాలని చెప్పారు. ఈ అవార్డు ద్వారా మీపై మరింత బాధ్యత పెరిగిందని గుర్తు చేశారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.సర్పంచ్ పోడియం సుజాత, పంచాయతీ కార్యదర్శి జక్కంపుడి షర్మిల, ఎంపిడిఓ సకినాల రమేష్ , ఎంపిఒ గుంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

పంట నష్టంపై సమగ్ర నివేదికలివ్వండి

- అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్

-2600 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) : అకాల వర్షాలు , గాలి దుమారాల వల్ల దెబ్బతిన్న పం టలపై సమగ్ర నివేదికలు అందచే యాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ వ్యవ సాయ , ఉద్యాన అధికారులను ఆదేశిం చారు . శనివారం ఉదయం వరదల వల్ల జరిగిన పంట నష్టం గణన ప్రక్రియపై వ్యవసాయ , ఉద్యాన అధికారులతో క్యాంపు కార్యాలయం నుండి టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 16 నుండి 21 వ తేదీలలో వచ్చిన అకాల వర్షాలు , గాలి దుమారాల వల్ల పంట దెబ్బతిన్న రైతులకు పరిహారం అందించేందుకు చేపడుతున్న గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు . పంట నష్టపోయిన ప్రతి ఒక్కరైతుకు పరిహారం అందించేందుకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు గణన ప్రక్రియను చేపట్టాలని చెప్పారు . ప్రతి క్లస్టర్లో క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం గణన ప్రక్రియ పక్కాగా చేపట్టాలని చెప్పారు . పరిహారం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేయ నున్నందున నష్టపోయిన రైతుల భూముల సర్వే నెంబరు , బ్యాంకు , ఐఎఫ్ఎస్సి , ఆధార్ నెంబరు , కుల వివరాలను నమోదు చేయాలని చెప్పారు . జిల్లాలో 2600 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేశారని , క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ నిర్వహించి జాబితా తయారు చేయాలని చెప్పారు . బోగస్ నివేదికలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణన ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేకంగా విజిలెన్సు టీములను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు . గణన ప్రక్రియ నిర్వహణకు ప్రతి క్లస్టర్కు ప్రొఫార్మాను అందచేయడం జరిగిందని చెప్పారు . ఎంత విస్తీర్ణంలో పంట నష్టం వాటిల్లిందో పక్కాగా లెక్కలు వేయాలని చెప్పారు . నష్టం ఎక్కువగా జరిగిన క్లస్టర్లలో గణన ప్రక్రియ పూర్తి చేయుటకు అనదపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. అనంతరం మండలాల్లో సర్వే ప్రక్రియ నిర్వహణ , పంట నష్టం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ టెలి కాన్ఫరెన్సులోఅదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,వ్యవసాయఅధికారి అభిమ న్యుడు,ఉద్యాన అధికారి మరియన్న ,ఏడిలు,మండల వ్యవసాయ అధికారులు , వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు

భద్రకాళి బండ్ అభివద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

-మేయర్ గుండు సుధారాణి

-పోతన నగర్ డ్రైన్ పరిశీలన

-స్మార్ట్ సిటీ, బల్దియా ఇంజనీరింగ్, ఇరిగేషన్ అధికారులతో క్షేత్రస్థాయిలో అభివద్ధి పనుల పరిశీలన



జిడబ్ల్యూఎంసీ, ఏప్రిల్ 1, మనం న్యూస్ : భద్రకాళి బండ్ పోతన నగర్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. భద్రకాళి బండ్ ఫ్రంట్ సైడ్ ప్రోమేడ్ ఫోర్ షోర్ లో కొనసాగుతున్న అభివద్ధి పనులను శనివారం క్షేత్రస్థాయిలోపర్యటించి పనుల పురోగతి పరిశీలించారు. గ్రానైట్ ఫ్లోరింగ్, ప్రధాన ముఖద్వారం, శిల్ప సుందరికరణ, మార్గం తదితర పనులను పరిశీలించి గడువులోగా పూర్తి చేయాలి అన్నారు. ఉన్న పోతన మురుగుకాలువకు సమాంతరంగా మరొక డ్రైన్ నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోతన విజ్ఞాన పీఠం వద్ద డ్రైన్ వెడల్పు తక్కువగా ఉన్నందున వరద నీటి ప్రవాహం సాఫీగా జరుగుటకు వెడల్పు చేయుటకు ఇంజినీరింగ్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ ఆంజనేయులు, బల్దియా ఈఈ రాజయ్య, ఇరిగేషన్ రిటైర్డ్ ఈ ఎన్ సి విజయ్ ప్రకాష్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి, ఇరిగేషన్ డిఈ లు హర్షవర్ధన్, మధుసూదన్, బల్దియా డిఈ రవికుమార్, ఏఈ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధే 'ప్రెస్ అకాడమీ' లక్ష్యం

-ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

-42 కోట్ల నిధులతో పాత్రికేయుల సంక్షేమానికి ప్రెస్ అకాడమీ కృషి

-అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఎమ్మెల్యే సమన్వయంతో అందించాలి

-పాత్రికేయులు సమదృష్టితో ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలి

-వార్తాపత్రికలలో అసభ్య పదజాలం పరుషపదజాల వాడకం తగ్గించాలి

భూపాలపల్లి, ఏప్రిల్ 01 : మనం ప్రతినిది: జర్నలిస్టుల సంక్షేమం, నైపుణ్య అభివృద్దే లక్ష్యంగా ప్రెస్ అకాడమీ పనిచేస్తుందని రాష్ట్ర అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు.శనివారం సింగరేణి ఇల్లందు క్లబ్ హౌస్ లో జిల్లాలోని పాత్రికేయులకు ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ జక్కుల శ్రీహర్షిని తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ పాత్రికేయులు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పనిచేస్తున్నారని, గ్రామాలలో జరుగుతున్న అంశాలను సైతం బయటకు తీసుకువచ్చి ప్రజల శ్రేయస్సు కోసం నిస్వార్థంగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా దాదాపు 32 వేలకు పైగా అక్రిడియేటర్ జర్నలిస్టులు ఉన్నారని, మండల స్థాయి నుంచి ప్రభుత్వం జర్నలిస్టులను గుర్తించి అక్రిడేషన్లు జారీ చేసిందని తెలిపారు. పాత్రికేయులు మండల స్థాయి సమస్యలు ప్రజల ఆశలు ఆశయాలు, అక్కడ జరుగుతున్న అభివృద్ధి అంశాలు ప్రజలకు జరుగుతున్న అన్యాయం అక్రమాలు సంబంధిత సంపూర్ణ వివరాలు తెలియజేస్తూ వార్తలు రాయాలని ఆయన సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 వేల మంది పాత్రికేయులు జీతాలు లేకుండా పనిచేస్తున్నారని, ప్రస్తుతం పోటీ ప్రపంచంతో పోటీపడు తూ వార్తలు సేకరించాల్సి ఉంటుందని, జర్నలిస్టులకు ఉపయోగపడే విధంగా వారి నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు ప్రెస్ అకాడమీ శిక్షణ తరగతులు నిర్వహిస్తు ందని, ఉమ్మడి జిల్లాల పరిధిలో శిక్షణ తరగతులు ముగించామని, ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రెండు రోజులపాటు నిష్ణాతులైన ప్రతినిధులచే శిక్షణ అందించడం జరుగుతుందని దీన్ని పాత్రికేయులు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రెస్ అకాడమీ ఏర్పాటు చేసి 42 కోట్ల నిధులు కేటాయించిందని, రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రెస్ అకాడమీ ద్వారా దాదాపు 500 పైగా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం కింద ప్రతి కుటుంబానికి 2.5 లక్షలు అందించామని, కరుణ సమయంలో 4000 మంది జర్నలిస్టులకు దాదాపు ఏడు కోట్ల ఆర్థిక సహాయం చేశామని ఆయన తెలిపారు. జర్నలిస్టులు నైతికతతో ఉండాలని ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని, ప్రస్తుత సమయంలో అధికంగా మిస్ ఇన్ఫర్మేషన్ తప్పుడు వార్తలు అధికమవుతున్నాయని, దీని నివారణకు జర్నలిస్టులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇప్పటికే అనేక జిల్లాల్లో స్థానిక నాయకులతో సమయం చేసుకుని అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఎంపిక చేసి పంపిణీ చేశామని, అదేవిధంగా భూపాలపల్లి లో ఎమ్మెల్యే గారితో సమావేశం చేసుకుంటూ అర్హులైన వారికి ఇంటి స్థలాలు అందేలా సమన్వయంతో జర్నలిస్టులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలను ప్రభావితం చేసే విధంగా వార్తలు రాసి రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పాత్రికేయులు పోషించారని ఆయన అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగా ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అనంతరం గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నాయకత్వంలో జర్నలిస్టులకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు. మీడియా మిత్రులు ఉద్యమ సమయంలో పత్రికల్లో రాయడం వేరు,ప్రభుత్వాల మీద ప్రభావితం అయ్యే విధంగా రాయడం వేరని అందరిని సమదృష్టితో చూస్తూ వార్తలు రాయాలని ఆయన కోరారు.భారత దేశంతో పాటు చాలా దేశాలకు స్వతంత్రం వచ్చినప్పటికీ భారత దేశ ప్రజాస్వామ్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ గారు వ్రాసిన రాజ్యాంగం లో ఉన్న స్వేచ్ఛ మరియే ఇతర దేశాల్లో లేదని, ఆ స్వేచ్ఛను కొందరు మీడియా మిత్రులు దుర్వినియోగం చేసుకుంటు పత్రిక విలువలను తుంగలో తొక్కుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ప్రతిపక్ష పార్టీల నేతలు కానీ,అధికార పార్టీ నేతలు కానీ చెప్పే ప్రతి వాక్యాన్ని అలాగే రాయడం పట్ల పలుమార్లు మనోభావాలు దెబ్బతింటున్నాయన్న విషయాన్ని ఈ శిక్షణ ద్వారా తెలియజేయాలని, అలాంటి పదాలు వాడకుండా ఉండాలని ఆయన సూచించారు. భూపాలపల్లి జిల్లా మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ జక్కుల శ్రీహర్షిని మాట్లాడుతూ ఎమ్మెల్యేలుగా గెలిచిన అనంతరం పాటించాల్సిన విధివిధానాలపై శిక్షణ అందిస్తారని, అదేవిధంగా జర్నలిస్టుల పాత్ర, వాస్తవాలు ప్రజలకు తెలియజేసేందుకు చేయాల్సిన పనులు తదితర అంశాల పై ప్రెస్ అకాడమీ ద్వారా అందిస్తున్న నైపుణ్య అభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ ఓ.ఎస్డీ రహేమాన్, మేనేజర్ వెంకటేశం జర్నలిస్టు నాయకులు మారుతి సాగర్, విష్ణువర్ధన్ రెడ్డి, బి.ఆర్.లెనిన్, వెంకన్న, రాజనారాయణ, వి.వెంకటరమణ,వంశీక్రిష్ణ, శ్యామ్ అధ్యాపకులు ,సీనియర్ జర్నలిస్టులు శ్రీ చిల్ల మల్లేశం, శ్రీ బుచ్చన్న మున్సిపాల్ చైర్మన్ శ్రీమతి సెగ్గం వెంకట రాణి సిద్దూ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ,వైస్ చైర్మన్ కల్లెపు శోభ, మున్సిపాల్ చైర్మన్ శ్రీమతి సెగ్గం వెంకట రాణి,కాటారం సొసైటీ చైర్మన్ చల్ల నారాయణ , జిల్లా మీడియా ప్రతినిధులు, ఇతరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం

-సీఎం కేసీఆర్ తోనే సంక్షేమ పాలన సాధ్యం....

-ప్రజలకు, పార్టీకి వారధిగా కార్యకర్తలు పని చేయాలి....

-ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి....

-బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అరూరి.....

వరంగల్, ఏప్రిల్ 1, మనం ప్రతినిధి : బిఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ నాయకత్వంలో 9 ఏండ్ల కాలంలో చేపట్టిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తద్వారా రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త శక్తి వంచన లేకుండా కషి చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వర్ధన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డులోని కల్యాణ లక్ష్మి గార్డెన్స్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన ఎనిమిది సంవత్సరాలలో ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివద్ధి ప్రతీ గ్రామంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటిలోను కనిపిస్తున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అజేయ విజయాన్ని సొంతం చేసుకొని మూడోసారి సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి రావటాన్ని ఏ శక్తి ఆపలేదని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రజల మధ్యలో చర్చకు తీసుకురావాలని అలాగే సిబిఐ, ఈడీ, ఐటీ లను కేంద్రం తన స్వార్థరాజకీయాల కోసం ఎలా వాడుకుంటున్నదో ప్రజలకు వివరించాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకం అని, పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో సోషల్ మీడియా కోల్డ్ వార్

- నకిలీ ఐడిలతో ఆరోపణలు

- తారా స్థాయికి చేరిన పదజాలం



హుజురాబాద్ టౌన్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): సోషల్ మీడియా వేదికగా హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయాల్లో కోల్డ్ వార్ కొనసాగుతోంది. ఒకరిపై ఒకరు సామాజిక మాధ్యమాల ద్వారా తీవ్ర ఆరోపణలు చేసుకుంటుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది. ఎదుటి పార్టీల నాయకులనే కాకుండా సొంత పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులపై ఫేస్‌బుక్, వాట్సప్ తదితర వేదికల ద్వారా తీవ్ర పదజాలంతో ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటుండడంతో రాజకీయాల్లో వేడిని రగిలిస్తున్నాయి. నకిలీ ఐడిలను సృష్టించి, నకిలీ పేర్లతో పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొంటూ సామాజిక మాధ్యమాల్లో బూతు మాటలను ఉపయోగిస్తూ పలువురు చేస్తోన్న పోస్టులు ఉద్రిక్తతకు దారి తీసే ప్రమాదం నెలకొంది. హుజురాబాద్ మున్సిపాలిటీలో నెల కొన్న అవిశ్వాస తీర్మానం పై స్పందిస్తూ కూడా ఫేసుబుక్ వేదికగా నకిలీ ఐడిలతో బిఆర్ఎస్ నాయకులపై పలు విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్‌కు చెందిన కొంత మంది ఫేక్ ఐడిలను సృష్టించి, సొంత పార్టీ వారిపైనే ఆరోపణలు, విమర్శలకు పాల్పడ్డట్లు ఆ పార్టీ వారే పేర్కొన్నారు. పలువురు కౌన్సిలర్లు చేస్తున్న అక్రమాలు త్వరలో బయట పెడతామని పేర్కొంటూ బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డట్టు కూడా తెలిసింది. మున్సిపల్ సమావేశ తీర్మాణంలో పొందుపరిచిన శ్రీరామ కళ్యాణం అంశాన్ని కూడా రాజకీయం చేశారు. శ్రీరామనవమితో పాటు రంజాన్ మాసం అంశాలను ప్రస్తావిస్తూ మతాల పరంగా సున్నితమైన అంశాలను కూడా సామాజిక మాధ్యమాల వేదికగా రచ్చ చేసారు. బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తల్లో కూడా కొందరు పేస్ బుక్ నకిలీ ఐడిల ద్వారా ఇలాంటి పోస్టులు పెడుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత దూషణలు చేసుకుంటూ నానా బూతు పద జాలాలతో విరుచుకు పడుతున్నారు. పట్టణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకులను సైతం వదలడం లేదు. నిత్యం చోటుచేసుకుంటున్న స్థాయికి మించి ఆరోపణలు, వ్యక్తి గత బ్లాక్ మెయిలింగ్ లు సోషల్ మీడియా లో హాట్ టాపిక్ గా మారాయి. నకిలీ ఫేస్‌బుక్ ఐడి గల వ్యక్తులు ఎప్పుడు ఎవరిమీద అసత్య ప్రచారం కొనసాగిస్తారో,పలువురు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికలను మోనిటరింగ్ చేసే రాజకీయ పార్టీలు వ్యంగ్యాస్త్రాలు , కార్టూన్లు , వర్తమాన పత్రికల కథనాల ను కూడా వదలడం లేదు. తమకు నచ్చిన నాయకుడి కోసమో , పార్టీ సిద్ధాంతాల కోసమో యువత పెడదారి పట్టి నకిలీ ఐ డి లు క్రియేట్ చేసుకుని వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా కొనసాగుతున్న ఈ తతంగానికి అడ్డుకట్ట వేయకపోతే, రానురాను ఇది మరింత ముదిరి ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆయా పార్టీల ముఖ్య నాయకులు, సంబంధిత పోలీసు అధికారులు ఇలాంటి తప్పుడు సమాచారాలను పొందుపరుస్తున్న వారి పట్ల దృష్టి సారించి, వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

చిరు ధాన్యాలతో చక్కని ఆరోగ్యం

సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 01 మనం న్యూస్: చిరు ధాన్యాలతో చిన్నారులకు చక్కని ఆరోగ్యం అందించినవారమవుతామని ఐసిడిపిఓ కిరణ్మయి అన్నారు. శనివారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రి సమీపంలో పోషన్ పఖ్వాడ్‌లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో కౌన్సిలర్ చిరువేళ్ల లక్ష్మీ కాంతమ్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నాడు మన పూర్వికులు చిరు ధాన్యాలను తీసుకోవడం వలన ఎంతో ఆరోగ్యంగా జీవించేవారని, మారుతున్న ఆహార అలవాట్లతో చిన్నారుల సంరక్షించుకోవాలంటే తప్పకుండా చిరుధాన్యాలను వారికి అందించాలని కోరారు. పచ్చి పెసర్లు, వేరు శనగ, వారానికి రెండు సార్లు, పొట్టుతోనున్న మినుములను రెండు సార్లు మంచి నీటితో కడిగి వాటిని కూడా చిన్నారులకు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్లు వీరభద్రం, సూపర్‌వైజర్ ఉపేంద్ర, అంగన్‌వాడీ టీచర్లు సునీత, శారద, గనీష, సరిత, జ్యోతి, ఆయా రేష్మ తదితరులు పాల్గొన్నారు.48వ వార్డులో పోషన్ పఖ్వాడ్‌లో భాగంగా పట్టణంలోని 48వ వార్డులో కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో కోటమైసమ్మ దేవాలయం, బాలజీ నగర్ లలోని అంగన్‌వాడీ కేంద్రాలలో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణిలు, పిల్లలకు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల ఎంతో మేలు కలుగుతుందని, పోషకాలు అధికంగా చిరుధాన్యాలలో లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అనంత లక్ష్మీ, నాగలక్ష్మీ, ఆయాలు రేణుక, సోమలక్ష్మీ, మహిళలు పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.44వ వార్డులో పోషన్ పఖ్వాడ్‌లో భాగంగా కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... బాలింతలు తమ చిన్నారులకు మొదటి ఆరు నెలలు తల్లిపాలను అందించాలని పేర్కొన్నారు. గర్భిణి స్త్రీలు, చిన్నారులు ఆకు కూరలు, గుడ్లు, పాలు, పండ్లు, పప్పులు వంటివి రోజువారిగా ఆహారంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, శ్యామల, విజయలక్ష్మీ, సుకన్య, పద్మ, లక్ష్మీ, ఆయా జయమ్మ, లలిత, వార్డులోని మహిళలు, తదితరులు పాల్గొన్నారు. తిరుమలగిరిలో మండల పరిధిలో తొండ గ్రామంలో ఐసిడిఎస్ పోషణ పక్షం వారోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి స్నేహలత మాట్లాడుతూ..... చిరు ధాన్యాలు మానవాళికి ఎంతో మేలు చేస్తాయని, ప్రతిరోజు తీసుకునే ఆహారంలో వీటిని పిల్లలకు, గర్భిణిలకు, బాలింతలకు ఇవ్వడం ద్వారా ఎన్నో లాభాలు ఉన్నాయని పేర్కొనారు. అనంతరం పోషన్ పఖ్వాడ్ సర్టిఫికేట్లను అందజేసి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఖైరున్నీసా, ఎఎన్ఎం మాధవి, అంగన్‌వాడీ టీచర్లు ఆశ వర్కర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు. తుంగతుర్తిలో మండల పరిధిలోని గానుగబండ, తూర్పుగుడెం అంగన్ వాడీ కేంద్రాలలో శనివారం పోషన్ పక్వాడా కార్యక్రమాన్ని వెల్ బేబీ షో ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రమీల, పంచాయితీ కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యాయులు శ్యాంసుందర్, సరిత, ఫిరోజ్, జ్యోతి, శోభ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ సంపూర్ణ ఆరోగ్యవంతమైన మహిళ కావాలి

- జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి): ప్రతి మహిళను ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద సంపూర్ణ ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని జిల్లా కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు.శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం పనితీరును సంబంధిత వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద నిర్వహించే 8 రకాల పరీక్షలను ముందుగా ప్రభుత్వ ఉద్యోగులందరికీ నిర్వహించాలన్నారు.జిల్లాలో 5 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలైన గంగారం, అయోధ్య పురం లలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించిన టెస్టుల నమూనాలతో పాటు పేషంటులను కూడా ఆర్ బి ఎస్ కే వాహనాల ద్వారా ఇతర పరీక్షల కొరకు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలన్నారు. తొర్రూరు దంతాలపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో సేకరించిన నమూనాలతో పాటు పేషెంట్లను కూడా 102 వాహనాల ద్వారా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తదుపరి టెస్టుల కొరకు తరలించాలన్నారు.కురవి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం జిల్లా కేంద్రానికి దగ్గర్లో ఉన్నందున రవాణాకు ఇబ్బందులు ఉండవని సేకరించిన నమూనాలతో పాటు పేషంట్లను తరలించాలన్నారు.తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా నమూనాల ఫలితాలను బట్టి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమయ్యే ఇతర టెస్టుల కొరకు రేడియాలజీలో ఉన్న ఆల్ట్రా సౌండ్స్ సిటీ స్కానింగ్ ఎక్సే వంటివి వినియోగించుకోవాలన్నారు. ఆరోగ్య మహిళ టెస్టులకు ప్రతి గురువారం శుక్రవారం లను కేటాయించాలన్నారు. ప్రతి ప్రాథమిక వైద్యానికి కేంద్రం నుండి తప్పనిసరిగా వారంలో ఎనిమిది మందికి పరీక్షలు నిర్వహించాలని మొత్తంగా ఐదు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు 40 మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. గర్భిణీ సమస్యలతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలను కూడా ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేలా నోడల్ అధికారులను నియమించాలన్నారు. అలాగే ఆసుపత్రులకు తరలించిన పేషెంట్లకు కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో వసతి ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు శ్రీనివాస్ ఉపవైద్యాధికారులు డాక్టర్ అంబరీష ఉమా గౌరీ ప్రాంతీయ వైద్య అధికారి డాక్టర్ వైదేహి కంప్యూటర్ ఆపరేటర్స్ సావిత్రి సౌమిత్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం

బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి కమలాకర్



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 1 (మనం న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని, ఉత్సవాలను పండుగలా జరుపుకునేందుకు సంఘాలన్నీ సహకరించాలని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు, అంబేద్కర్, దళిత సంఘాల నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ దళితుల అభ్యున్నతి కోసమే కాకుండా, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పని చేసిన మహనీయులు వారని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తుచేశారు. భావితరాలకు ఈ మహనీయుల జీవిత చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వారు చూపిన దారి మన అందరికీ అనుసరణీయమని మంత్రి పేర్కొన్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్నందున ఉత్సవాలను ఉదయమే ప్రారంభించుకోవాలని సూచించారు. ఉత్సవ వేదికల వద్ద షామియానాలు, తాగునీరు, సరిపడా కూలర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, మేయర్ వై.సునీల్‌రావు, అదనపు కలెక్టర్లు జివి.శ్యాంప్రసాద్ లాల్, గరిమా అగర్వాల్, ట్రైనీ అదనపు కలెక్టర్ నవీన్ నికోలస్, టౌన్ ఎసిపి తుల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్ తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కతాపై పంజాబ్ విజయం..

మ్యాచ్‌కు వర్షం అంతరాయం...
డీఎల్ఎస్ పద్ధతిలో గెలిచిన పంజాబ్

మొహాలీ: ఐపీఎల్-16లో పంజాబ్ కింగ్స్ విజయంతో శుభారంభం చేసింది. వర్షం అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం 7 పరుగుల తేడాతో ఓడించింది. మొహాలీ మైదానంలో కోల్‌కతా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా కోల్‌కతా 16 ఓవర్లలో 7 వికెట్లకు 146 పరుగులు చేసిన సమయంలో వర్షం రావడంతో ఆట నిలిచిపోయింది. దీంతో డీఎల్ఎ పద్ధతి ప్రకారం కోల్‌కతా 7 పరుగుల తేడాతో ఓడిపోయింది. 34 పరుగుల వద్ద వెంకటేష్ అయ్యర్ ఔటయ్యాడు. చాహర్ చేతిలో అర్ష్‌దీప్ సింగ్‌కి చిక్కాడు. అర్ష్‌దీప్‌కి ఇది మూడో వికెట్. అనుకుల్ రాయ్ (4 పరుగులు), మన్‌దీప్ సింగ్ (2 పరుగులు)లను అవుట్ చేశాడు. ఆండ్రీ రస్సెల్ 35 పరుగుల వద్ద అవుటయ్యాడు. రింకూ సింగ్ 4 పరుగుల వద్ద, కెప్టెన్ నితీష్ రాణా 24 పరుగుల వద్ద, వికెట్ కీపర్ రహ్మానుల్లా గుర్బాజ్ 22 పరుగుల వద్ద ఔటయ్యారు.తొలుత టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన పంజాబ్.. భానుక రాజపక్స (50; 32 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు), శిఖర్ ధావన్ (40; 29 బంతుల్లో 6 ఫోర్లు) రాణించడంతో భారీ స్కోరు సాధించింది. జితేశ్ శర్మ (21), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (23) ఫర్వాలేదనిపించారు. చివర్లో సామ్ కరన్ (26; 17 బంతుల్లో) ధాటిగా ఆడాడు. షారూక్ ఖాన్ (11) పరుగులు చేశాడు. కోల్‌కతా బౌలర్లలో టిమ్ సౌథీ రెండు వికెట్లు పడగొట్టగా.. ఉమేశ్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్ తలో వికెట్ తీశారు.

ఐపీఎల్ నుంచి కేన్ ఔట్

న్యూఢిల్లీ: ఐపీఎల్ 16వ సీజన్‌లో తొలి విజయాన్ని అందుకున్నామన్న ఆనందాన్ని పూర్తిగా ఆస్వాదించేలోపే.. గుజరాత్ టైటాన్స్‌కు ఓ భారీ దెబ్బ తగిలింది. అత్యంత కీలక ఆటగాడైనా కేన్ విలియమ్సన్.. గాయం కారణంగా ఈ సీజన్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. శుక్రవారం (మార్చి 31వ తేదీన) రాత్రి చెన్నై ఇన్నింగ్స్‌లో భాగంగా.. రుతురాజ్ గైక్వాడ్ కొట్టిన సిక్స్‌ని ఆపే ప్రయత్నంలో, బౌండరీ లైన్ వద్ద కేన్ విలియమ్సన్ డైవ్ చేశాడు. ఈ నేపథ్యంలోనే అతని మోకాలికి తీవ్ర గాయమైంది. ఆ గాయం నొప్పితో అతడు విలవిల్లాడటంతో.. నడవలేకపోయాడు. దీంతో.. అతడిని సిబ్బంది తమ భుజాలపై ఎత్తుకొని వెళ్లింది. అతడు ఆడే పరిస్థితిలో లేకపోవడంతో.. అతని స్థానంలో సుదర్శన్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా రంగంలోకి దింపారు.కేన్ విలియమ్సన్‌కి గాయం అయినప్పుడే.. అందరికీ అనుమానాలు వచ్చాయి. ఒకవేళ ఇది తీవ్రమైతే.. అతడు ఈ సీజన్ నుంచి వైదొలగొచ్చని భావించారు. మరికొందరు మాత్రం.. తదుపరి మ్యాచ్‌ల్లో కేన్ కోలుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ.. అందరూ అనుమానించిందే నిజం అయ్యింది. వైద్య పరీక్షల తర్వాత కేన్‌కి తగిలిన గాయం తీవ్రమైందని తేలింది. అతని మోకాలికి ఫ్రాక్చర్ అయినట్లు వైద్యులు తెలిపారు. దీన్నుంచి కోలుకోవాలంటే.. కనీసం 45 రోజుల నుంచి 60 రోజుల వరకు విశ్రాంతి అవసరం. ఈ తరుణంలోనే కేన్ ఈ ఐపీఎల్ సీజన్‌కి దూరం కానున్నాడు. ఈ విషయంపై గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ గ్యారీ కిర్స్టన్ మాట్లాడుతూ.. కేన్ మోకాలికి తీవ్రమైన గాయమైందని, అతడు తర్వాతి మ్యాచ్‌లలో ఆడే పరిస్థితి కష్టమేనని బాంబ్ పేల్చాడు. ఎంతో అనుభవజ్ఞుడైన కేన్, గాయం కారణంగా ఇలా దూరమవ్వడంతో.. గుజరాత్ టైటాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

హైదరాబాద్‌కు చేరుకున్న నిఖత్ జరీన్..

స్వాగతం పలికిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్: ఇటీవల జరిగిన మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్ ఫైనల్స్‌లో నిఖత్ జరీన్ బంగారు పతకం సాధించింది. ఈ క్రమంలో ఆమె తొలిసారిగా హైదరాబాద్ వచ్చింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రీడల మంత్రి శ్రీనివాస్ గౌడ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్ కుటుంబ సభ్యులు శంషాబాద్ విమానాశ్రయంలో ఘనస్వాగతం అందుకున్నారు. ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో నృత్యాలు చేసి మరీ నిఖత్‌కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిఖత్ జరీన్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌లో రెండోసారి బంగారు పతకం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన గెలుపునకు సహకరించిన తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత కృతజ్ఞతలు తెలిపారు.మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో బాక్సర్ నిఖత్ జరీన్ స్వర్ణం సాధించింది. దీంతో ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తుంది. మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్ ఫైనల్స్‌లో నిఖత్ జరీన్ 50 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించడం పట్ల తెలంగాణ సీఎం కేసీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. ఆమెకు శుభాకాంక్షలు. మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌లో వియత్నాం బాక్సర్ నుయెపై 5-0 తేడాతో విజయం సాధించి భారత్కు బంగారు పతకాన్ని అందించిన నిఖత్ జరీన్ తెలంగాణకు గర్వకారణమని సీఎం కేసీఆర్ అన్నారు. నిఖత్ జరీన్ తన వరుస విజయాలతో దేశ ఖ్యాతిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పింది. ప్రపంచ ఛాంపియన్షిప్ పోటీల్లో తన కెరీర్లో ఇది రెండో బంగారు పతకం కావడం గొప్ప విషయమని సీఎం అన్నారు. క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారి సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ దిశగా తమ కృషి కొనసాగుతుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

మధ్య ఓవర్లలో నెమ్మదించాం..
కనీసం 200 స్కోరు చేయాల్సింది
సీఎస్కే కెప్టెన్ ధోనీ

అహ్మదాబాద్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ అట్టహాసంగా ప్రారంభమైంది. నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరిగింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్లో చెన్నైపై గుజరాత్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై 178/7 స్కోరు చేయగా.. అనంతరం లక్ష్య ఛేదనలో టైటాన్స్ 19.2 ఓవర్లలో 182/5 స్కోరు చేసి గెలిచింది. ఒకదశలో చెన్నై విజయం సాధించేలా కనిపించినా గుజరాత్ బ్యాటర్లు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఈ క్రమంలో సీఎస్కే కెప్టెన్ ఎంఎస్ ధోనీ మ్యాచ్ ఓటమిపై కీలక వ్యాఖ్యలు చేశాడు. తాము బ్యాటింగ్ చేసినప్పుడు స్కోరు 200+ మార్కును దాటితే బాగుండేదని పేర్కొన్నాడు. రుతురాజ్ గైక్వాడ్ (92) క్రీజ్‌లో ఉన్నప్పుడు చెన్నై స్కోరు బోర్డు వేగంగా పరుగులు తీసింది. స్వల్ప వ్యవధిలో వికెట్లను కోల్పోవడంతో ఒక్కసారి పరుగుల రాక నెమ్మదించి.. భారీ స్కోరు చేయడంలో సీఎస్కే విఫలమైంది. బౌలింగ్లోనూ ఇంపాక్ట్ ప్లేయర్ తుషార్ దేశ్ పాండే విఫలం కావడం కూడా జట్టు ఓటమికి కారణంగా మారింది. ''మ్యాచ్‌లో తేమ ప్రభావం ఉంటుందని తెలుసు. అయితే, తొలుత బ్యాటింగ్లో ఇంకాస్త మెరుగ్గా పరుగులు చేయాల్సింది. మిడిల్ ఓవర్లలో మా బ్యాటింగ్ ఇబ్బందికి గురైంది. రుతురాజ్ అద్భుతంగా ఆడాడు. షాట్ల ఎంపిక కూడా చాలా చక్కగా ఉంది. ఇలాంటి ఇన్నింగ్స్ యువకుల్లో ఆత్మవిశ్వాసం నింపుతుంది. మరో యువ బౌలర్ రాజ్వర్ధన్ హంగార్గేకర్ సూపర్గా బౌలింగ్ చేశాడు. టైమింగ్తో కూడిన పేస్ను సంధించడం అభినందనీయం. నోబాల్స్ అనేవి మన చేతుల్లో ఉంటాయి. వాటిని నియంత్రించడానికి మరికొంత సాధన చేయాలి. బౌలింగ్ విభాగం ప్రదర్శనపై సంతృప్తితో ఉన్నా'' అని ధోనీ తెలిపాడు.

ధోనీ అప్పటిలా దూకుడుగా ఇప్పుడు ఉండలేడు కదా..

సీఎస్కే కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్

చెన్నై: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 16వ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. 41 ఏళ్ల 267 రోజుల వయసులో కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. గతంలో షేన్ వార్న్ 41 ఏళ్ల 249 రోజుల వయసులో రాజస్థాన్ సారథిగా వ్యవహరించాడు. అలాగే 15 ఏళ్ల కిందట తొలి ఐపీఎల్ టోర్నీ సందర్భంగా నిర్వహించిన ఫొటో షూట్‌లో ఉన్న ధోనీ.. తాజాగా 16వ సీజన్లోనూ ఉండటం విశేషం. ఇక, గత రాత్రి జరిగిన తొలి మ్యాచ్‌లో గుజరాత్‌పై ఏడు బంతుల్లో 14 పరుగులు సాధించి ధోనీ నాటౌట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. బ్యాటింగ్‌లో ఒకప్పటి తనదైన శైలిలో భారీ షాట్లు కొట్టేందుకు ప్రయత్నించి సఫలమయ్యాడు. అయితే, కీపింగ్‌లో మాత్రం దూకుడుగా లేడనేది కాదనలేని వాస్తవం. గుజరాత్ ఇన్నింగ్స్‌లోని దీపక్ చాహర్ వేసిన 19వ ఓవర్లో తెవాతియా ప్యాడ్లను తాకి లెగ్‌సైడ్‌కు వెళ్తున్న బంతిని ఆపడంలో ధోనీ విఫలమవడంతో పాటు అతడి కండరాలు పట్టేశాయి. దీంతో అభిమానుల్లో కాస్త ఆందోళన రేగింది. కానీ, త్వరగానే సర్దుకున్న ధోనీ కీపింగ్ బాధ్యతలను పూర్తి చేశాడు. ఈ క్రమంలో ధోనీలో మునుపటి వేగం లోపించిందనే వ్యాఖ్యలు వినిపించాయి. వీటిపై సీఎస్కే కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందించాడు. 15 ఏళ్ల కిందట ఉన్న దూకుడు ఇప్పుడు ఎలా ఉంటుందని ప్రశ్నించాడు.''ధోనీ నిరంతరం ఆడుతూనే ఉంటాడు. అయితే, అతడిలో వేగం లేదనే వార్తలు ఎక్కడ నుంచి వస్తున్నాయో అర్థం కావడం లేదు. ఈ సీజన్ ప్రారంభానికి ముందు వరకు మోకాలి నొప్పితో బాధపడ్డాడు. కానీ, ఈ మ్యాచ్లో కాలు తిమ్మిరి ఎక్కింది. మోకాలు నొప్పి కాదు. అతడు 15 ఏళ్ల కిందట ఎంత వేగంగా ఉన్నాడో ఇప్పుడు అలా ఉండలేడు. అయితే, ఇప్పటికీ ధోనీ గొప్ప నాయకుడు. బ్యాటింగ్లోనూ తనదైన దూకుడు ప్రదర్శించాడు. తన పరిస్థితిపై అతడికి పూర్తి అవగాహన ఉంది. మైదానంలో చాలా కీలకమైన ఆటగాడు. అతడొక దిగ్గజ క్రికెటర్. కాదంటారా..?'' అని ఫ్లెమింగ్ వ్యాఖ్యానించాడు.

హంగార్గేకర్ సూపర్బ్: ఫ్లెమింగ్

యువ బౌలర్ రాజ్వర్ధన్ హంగార్గేకర్ ప్రదర్శనపై ఫ్లెమింగ్ ప్రశంసలు కురిపించాడు. ఐపీఎల్ అరంగేట్రంలోనే అద్భుత ప్రదర్శన ఇచ్చాడని ప్రశంసించాడు. అతడు కీలకమైన వృద్ధిమాన్ సాహా, సాయి సుదర్శన్, విజయ్ శంకర్ వికెట్లను పడగొట్టాడు. ''ఫస్ట్‌క్లాస్ క్రికెట్లో నిల కడైన ప్రదర్శన ఇచ్చాడు. ఇప్పుడు ఐపీఎల్ తొలి మ్యాచ్లోనూ పరిణితితో బౌలింగ్ చేశాడు. అయితే, కొన్నింట్లో ఇంకాస్త మెరుగవ్వాల్సిన అవసరం ఉంది. భారీ సంఖ్యలో హాజరమైన అభిమానుల మధ్య తొలి మ్యాచ్ ఆడటం కాస్త ఒత్తిడికి గురి చేస్తుంది. కానీ, హంగార్గేకర్ మాత్రం గొప్ప ప్రదర్శనే చేశాడు'' అని అభినందించాడు.

బాలయ్యతో యుద్ధం చేస్తున్న బోయపాటి

బాలయ్యతో యుద్ధం చేస్తున్న బోయపాటి నటసింహం బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను హిట్ కాంబినేషన్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోనవసరం లేదు. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇండస్ట్రీ హిట్ సినిమాలు వచ్చాయి. అంతేకాకుండా వీరి మధ్య ఉండే అనుబంధం ఏంటో అందరికీ తెలిసిందే. సింహా, లెజెండ్, అఖండతో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్స్ కొట్టారు. వీరి కాంబినేషన్‌లో సినిమా అంటేనే బాక్సాఫీస్ రికార్డులు తప్పక బద్దలు అవుతాయి అని నమ్మకం. ప్రస్తుతం బాలయ్య బాబు అనిల్ రావి పూడితో తన 108వ సినిమాలో బిజీగా ఉన్నారు. తరువాత చిత్రం బోయపాటితో చేస్తారని కూడా ప్రచారం సాగుతోంది. అయితే ఇప్పుడు వీరిద్దరూ ఒకరితో ఒకరు పోటీ పడబోతున్నారన్న వార్త హల్ చల్ చేస్తోంది. అంటే తన అభిమాన హీరోతో బోయపాటి ఇప్పుడు పోటీ పడబోతున్నారట. బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఎన్‌బీకే 108 మూవీ షూటింగ్ జరుపుకుంటుంది. ఇక ఈ సినిమా దసరాకి విడుదల చేయబోతున్నట్లు ఇటీవల చిత్ర యూనిట్ పోస్టర్‌లో చెప్పకనే చెప్పింది. బాలకృష్ణ మాస్ లుక్‌తో వచ్చిన ఈ పోస్టర్లు ఆయుధాల పూజ అని పెట్టడంతో ఈ సినిమా దసరాకి రాబోతుందని అర్థం అవుతోంది. మరోపక్క బోయపాటి శ్రీను- రామ్ పోతినేని కాంబినేషన్‌లో సినిమా కూడా దసరాకే రాబోతోంది. ఈ సినిమాని అక్టోబర్ 20న విడుదల చేస్తున్నాం కొద్దిరోజుల క్రితమే మేకర్స్ తెలియజేశారు. అయితే దసరా సందర్భంగా రాబోతున్న బాలకృష్ణ సినిమా అక్టోబర్ 21న రిలీజ్ చేయాలనుకుంటున్నారంట ఆ సినిమా మేకర్స్. మరి బాలయ్య డేట్ ఫిక్స్ అయితే మాత్రం దసరా పోరు మరింత రసవత్తరంగా మారినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

మనం సినిమా

'దసరా'పై సూపర్‌స్టార్ అదిరిపోయే ప్రశంస

నేచురల్ స్టార్ నాని నటించిన ఊరమాస్ ఎంటర్‌టైనర్ 'దసరా'. శ్రీకాంత్ ఓదెల దర్శకుడు. విడుదలైన రోజు నుంచి బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోన్న ఈ సినిమాపై సూపర్‌స్టార్ మహేశ్‌బాబు ప్రశంసల వర్షం కురిపించారు. సినిమా అద్భుతంగా ఉందని, ఈ సినిమా విషయంలో తాను ఎంతగానో గర్విస్తున్నానని అన్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై నాని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మహేశ్‌కు ధన్యవాదాలు చెబుతూ చిత్ర నిర్మాణ సంస్థ రిప్లై ఇచ్చింది.నాని నటించిన మొదటి పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇది. కీర్తి సురేశ్ కథానాయిక. శ్రీరామ నవమిని పురస్కరించుకుని మార్చి 30న దీనిని విడుదల చేశారు. తెలుగుతోపాటు మిగిలిన భాషల్లోనూ ఇది మంచి టాక్‌ను అందుకుంది. ధరణి, వెన్నెలగా నాని-కీర్తిసురేశ్‌ల నటన కట్టిపడేసేలా ఉందని సోషల్‌మీడియా వేదికగా సినీ ప్రియులు పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.

షారూఖ్ ఖాన్‌ను దాటేసిన రాశీ ఖన్నా



ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన హీరోయిన్ రాశీ ఖన్నా. భాషతో సంబంధం లేకుండా అన్ని ఇండస్ట్రీలలో నటిస్తున్న అందాల భామల్లో రాశీ ఖన్నా ఒకరు. దాదాపు స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. తెలుగుతో పాటు తమిళ, కన్నడలో నటించిన రాశీ ఇప్పుడు బాలీవుడ్ లోనూ తనదైన ముద్ర వేస్తోంది. రుద్ర వెబ్ సిరీస్‌లలో నెగెటివ్ పాత్ర పోషించి ప్రేక్షకులను మెప్పించింది. ఇక ఈ మధ్య కాలంలో ఫర్జీ తో ప్రేక్షకుల ముందకొచ్చింది. ఆమె ఫర్జీలో తెలివైన బ్యాంక్ ఆఫీసర్ పాత్రలో ఆకట్టుకుంది. రాజ్ అండ్ డీకే తెరకెక్కించిన ఈ షో ప్రేక్షకుల నుంచి అమితమైన ఆదరణను దక్కించుకుంది. దీని ఫలితంగా రాశీ ఖన్నాకు దేశవ్యాప్తంగా క్రేజ్ పెరిగింది. ఈ నేపథ్యంలో ఐఎండీబీ (ఇంటర్నెట్ మూవీ డేటాబేస్) ప్రచురించే పాపులర్ ఇండియన్ సెలబ్రిటీస్ జాబితాలో అగ్రస్థానం కైవసం చేసుకుంది రాశీఖన్నా. ఏకంగా బాలీవుడ్ బాద్ షా షారూఖ్ ఖాన్‌ను వెనక్కి నెట్టి టాప్ ప్లేస్ సాధించి.. అందరినీ అవాక్కయ్యేలా చేసింది. ఈ విషయం తెలిసి చాలా సంతోష పడ్డానని రాశీ చెప్పింది. ఈ విషయాన్ని మొదట తాను నమ్మలేదని, నిజమో కాదో తెలుసుకోవడానికి కొంచెం సమయం పట్టిందని తెలిపింది. తన తండ్రికి ఫోన్ చేసి ఈ ఆనందాన్ని పంచుకున్నానని తెలిపింది. 'ఆయనకు ఐఎండీబీ గురించి ఏం తెలియదు. కానీ, నేను షారుఖ్ ఖాన్ కంటే మొదటి స్థానంలో ఉన్నానని చెప్పగానే ఆయన షాక్‌కు గురయ్యారు. నా జీవితంలో దీనిని ఓ మైలు రాయిగా భావిస్తాను' అని రాశీ ఖన్నా చెప్పుకొచ్చింది. ఫర్జీ వెబ్ సిరీస్‌లో షాహిద్ కపూర్, విజయ్ సేతుపతి కీలక పాత్రలు పోషించారు. భారతదేశంలోనే ఎక్కువ మంది వీక్షించిన సిరీస్ గా ఫర్జీ రికార్డును నెలకొల్పింది. దాదాపు 3.7 కోట్ల మంది షోను వీక్షించారు అని అంచనా.

అప్పుడు మోహన్‌బాబు నా ఆఫర్ రిజెక్ట్ చేశారు: గుణశేఖర్

గతంలో నటుడు మోహన్‌బాబు తన ఆఫర్‌ను రిజెక్ట్ చేశారని ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ అన్నారు. తాను తెరకెక్కించిన ఓ సినిమాలో కీలకపాత్ర కోసం మోహన్ బాబుని సంప్రదించగా.. సున్నితంగా తిరస్కరించారని తెలిపారు. త్వరలో విడుదల కానున్న 'శాకుంతలం'లో దుర్వాస మహర్షి పాత్ర కోసం మోహన్‌బాబును ఎంచుకోవడంపై గుణశేఖర్ స్పందిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ''శాకుంతలం'కు మోహన్‌బాబు నా ఛాయిస్ కాదు. మహాకవి కాళిదాసు ఛాయిస్. ఎందుకంటే కాళిదాసు వర్ణన చదివిన తర్వాత.. దుర్వాస మహర్షి పాత్రకు నూటికి నూరు శాతం ఆయనే న్యాయం చేయగలడని అనిపించింది. గతంలో 'రుద్రమదేవి'లో ఓ పాత్రకు అడిగితే ఆయన సున్నితంగా తిరస్కరించారు. దాంతో, ఆరోజు ఆయన్ని బలవంతం చేయలేదు. కానీ, 'శాకుంతలం' అనుకున్నాక.. ఆయన్ని కలిశాను. 'సర్.. ఈసారి మీరు నో చెప్పలేని పాత్రతో వచ్చాను. ఒకవేళ మీరు చేయను అంటే ప్రత్యామ్నాయం ఎవరో మీరే చెప్పండి?' అని అడిగాను. దానికి ఆయన ప్రాజెక్ట్ ఏమిటి? పాత్ర ఏమిటి? అని ప్రశ్నించగా.. 'శాకుంతలం'లో దుర్వాస మహర్షి పాత్రని చెప్పా. వెంటనే ఆయన పెద్దగా నవ్వి.. 'కోపిష్టి అని నా వద్దకు వచ్చావా?' అని అడిగారు. దుర్వాసునిలో కోపం ఒక్కటే గుణం కాదు.. ఆయనో గొప్ప మహర్షి అని బదులిచ్చా. దానికి ఆయన.. ఈ పాత్ర నేనే చేస్తానంటూ అంగీకారం తెలిపారు'' అని గుణశేఖర్ వివరించారు.

ఆ గ్యాప్‌లోనే 'దొరసాని'కి అర్థమైందంట

తెలుగు వారికి జీవిత రాజశేఖర్ గురించి పరిచయం చేయనక్కర్లేదు. వారి నట వారసురాలిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టారు శివాత్మిక. 'దొరసాని' సినిమాతో తెలుగు తెరకి పరిచ యమైంది. ఆ తరువాత కూడా నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ ప్రత్యేకతను చాటుకుంటోంది. ఇటీవల వచ్చిన 'రంగమార్తాండ'లో శివాత్మిక పోషించిన పాత్ర మంచి పేరు తీసుకొచ్చింది. తెలుగులో యాంగ్రీ యంగ్ మాన్‌గా పేరుతెచ్చుకున్న రాజశేఖర్ దంపతులకు రెండవ సంతానమే శివాత్మిక. కృష్ణవంశీ దర్శకత్వంలో వచ్చిన రంగమార్తాండ సినిమా చూసిన వారు శివాత్మికను ప్రశంసిస్తున్నారు. ఈ సినిమాలో ప్రకాష్ రాజ్ కూతురిగా నటించి కొన్ని సన్నివేశాల్లో కన్నీళ్లు పెట్టించి ంది. ఇక ఈ సినిమా గురించి శివాత్మిక ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానల్‌కి ఇచ్చిన ఇంట ర్వ్యూలో అనేక విషయాలను పంచుకుంది. శివాత్మిక మాట్లాడుతూ.. 'రంగమార్తాండ'లో నాది మెయిన్ లీడ్ కాదు, ఇది కమర్షియల్ సినిమా కూడా కాదు. అందుకే ఈ సినిమా ఒప్పుకున్నప్పుడు నాకు చాలా మంది ఆ సినిమా చెయ్యొద్దు అన్నారు. ఆ సినిమా చేస్తే నీకు అవకాశాలు రావు, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా చెయ్యకు అన్నారు. ఇప్పుడు అలాంటి సినిమా ఎవరూ చూడరు అని అన్నారు. చాలా భయపడతారు. కానీ ఏమైంది ఆ సినిమా మంచి హిట్ అయి పేరు తీసుకువచ్చింది' అని అని చెప్పకు వచ్చింది.అలాగే. 'దొరసాని' సినిమా సమయం లో నేను చాలానే ఊహించుకున్నాను. ఈ సినిమా చేసిన తరువాత ఇక వరుసగా ఒక్కో సినిమా చేసుకుంటూ వెళ్లిపోవడమే అనుకు న్నాను. కానీ ఆ తరువాత గ్యాప్ రావడంతో, నేను అనుకున్నంత ఈజీ కాదు అనే విషయం అప్పుడు అర్థమైంది. ఇక్కడ మన పని మనం చేసుకుంటూ పోవడమే మన చేతుల్లో ఉందనే సంగతి స్పష్టమైంది అంటూ చెప్పుకొచ్చింది.

సింగిల్ క్యారెక్టర్‌తో హలో మీరా'!

సింగిల్ క్యారెక్టర్‌తో మూవీ తీయడమంటే కత్తిమీద సాము. అలాంటి పనికి సిద్ధపడ్డారు డైరెక్టర్ శ్రీనివాసు కాకర్ల. ప్రముఖ దర్శకులు బాపు సినిమాలకు సహ దర్శకుడిగా వ్యవహరించిన అనుభవం, దశాబ్దాల తరబడి తెలుగు, హిందీ చిత్రసీమతో ఉన్న అనుబంధం కారణంగా ఆయన ఈ సాహసానికి ఒడిగట్టారు.అలా రూపుదిద్దుకున్నదే 'హలో మీరా' చిత్రం. 'ఎవరికీ చెప్పొద్దు' సినిమాతో కథానాయికగా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన గార్గేయి యల్లాప్రగడ 'హలో మీరా'లోని సింగిల్ క్యారెక్టర్ ను పోషించింది. సహజంగా రెండు మూడు క్యారెక్టర్స్ ఉన్న సినిమాలను సస్పెన్స్, థ్రిల్లర్ జానర్ లో తీసేసి, దర్శక నిర్మాతలు సేఫ్ గేమ్ ఆడుతుంటారు. కానీ శ్రీనివాసు కాకర్ల 'హలో మీరా'ను అందుకు భిన్నంగా ఓ ఫ్యామిలీ డ్రామాగా మలిచారు. లూమియర్ సినిమా బ్యాన్స్ప జీవన్ కాకర్ల సమర్పణలో డాక్టర్ లక్ష్మణరావు దిక్కల, వరప్రసాదరావు దుంపల, పద్మ కాకర్ల దీనిని నిర్మించారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్. చిన్న మ్యూజిక్ అందించారు. ప్రశాంత్ కొప్పినీడి సినిమాటోగ్రఫీ, రాంబాబు మేడికొండ ఎడిటింగ్ బాధ్యతలు నెరవేర్చారు. హిరణ్మయి కళ్యాణ్ సంభాషణలు సమకూర్చారు.ఈ కథ గురించి దర్శకుడు శ్రీనివాసు కాకర్ల వివరిస్తూ, రెండేళ్ళుగా ప్రేమిస్తున్న కళ్యాణ్ ను పెళ్ళి చేసుకోవడానికి మీరా సిద్ధపడుతుంది. హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్న మీరా పెళ్ళి ఏర్పాట్లలో భాగంగా సొంతవూరు విజయవాడకు వెళుతుంది. రేపు ఉదయం ఆమెను పెళ్ళికూతురు చేస్తారనగా, హైదరాబాద్ రాయదుర్గం పోలీస్ స్టేషన్ నుండి ఫోన్ వస్తుంది. గతంలో మీరా ప్రేమించిన సుధీర్ అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడని, సూసైడ్ నోట్ లో ఆమె పేరును రాశాడని, వెంటనే హైదరాబాద్ రమ్మని ఎస్.ఐ. విక్రమ్ చెబుతాడు. దాంతో ఇంటికి చేరాల్సిన మీరా కారును యాటర్న్ తిప్పి, హైదరాబాద్ హైవే మీదకు పోనిస్తుంది. ఆ తర్వాత ఏం జరిగిందన్నదే ఈ చిత్రకథ అని అన్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, లిరికల్ వీడియో 'హలో మీరా'పై అంచనాలను పెంచాయని, వైవిధ్యభరితమైన కథతో, ఊహించని ట్విస్టులతో ప్రేక్షకులను ఈ మూవీ థ్రిల్ కు గురిచేస్తుందనే ఆశాభావాన్ని దర్శక నిర్మాతలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని 'యు' సర్టిఫికెట్ పొందిన 'హలో మీరా' ఈ నెల 21న విడుదల అవుతోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.